# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 02-07-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:111 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## చరిత్రలో తొలిసారి..

దేశ అత్యున్నత న్యాయస్థానం భారత సుప్రీంకోర్టు చరిత్రలో ఒక కీలకమైన, చారిత్రక నిర్ణయం తీసుకుంది. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లకు తొలిసారిగా, తన సిబ్బంది నియామకాలు మరియు పదోన్నతుల్లో షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ)కు రిజర్వేషన్ల విధానాన్ని అధికారికంగా అమలు చేస్తున్నట్లు ప్రకటించింది.

## ఒవైసీపై టీడీపీ నేత షరీఫ్ ఫైర్..

ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీపై టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, ప్రభుత్వ సలహాదారు ఎం.ఎ. షరీఫ్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. కర్నూలులో జరిగిన వక్ఫ్ చట్ట సవరణ వ్యతిరేక సభలో ఒవైసీ చేసిన రాజకీయ వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. మతపరమైన అంశాలపై మాట్లాడటానికి వచ్చి, దానిని రాజకీయ వేదికగా మార్చి టీడీపీకి వ్యతిరేకంగా మాట్లాడటం వెనుక ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు.








### పాశమైలారం ప్రమాద స్థలాన్ని పరిశీలించిన

# సీఎం రేవంత్ రెడ్డి

**ఫ్యాక్టరీని గతంలో ఎప్పుడు తనిఖీ చేశారని అధికారులకు ప్రశ్న**

- ప్రమాదానికి కారణంపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశం
- సీఎంతో పాటు మంత్రులు వివేక్, శ్రీధర్ బాబు, రాజనర్సింహ, పొంగులేటి
- ప్రమాదం జరిగిన తీరును, ప్రాణనష్టం ఎక్కువగా ఉండడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు
- ఈ ప్రమాదానికి కచ్చితమైన కారణం కనిపెట్టాలి
- నిపుణులతో దర్యాప్తు జరిపించి పేలుడుకు కారణమేంటనే వివరాలతో సమగ్ర నివేదిక ఇవ్వాలి

సంగారెడ్డి,జూలై1: పాశమైలారం ప్రమాదంపై సిఎం రేవంత్ రెడ్డి ఆరా తీసారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించాలని, గతంలో ఇలాగా ఎప్పుడైనా జరిగిందా అన్నది తెలుసుకోవా లన్నారు. ప్రమాద స్థలిని సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారంఉదయం అధికారులు, మంత్రులతో కలసి పరిశీలించారు. అనంతరం పరిశ్రమలశాఖ అధికారులు, మంత్రులతో సమీక్షించారు. ప్రమాదం జరిగిన పరిశ్రమలో పరిశ్రమలశాఖ అధికారులు, బాయిలర్స్ డైరెక్టర్స్ తనిఖీలు చేశారా? బాయిలర్లను తనిఖీ చేసి ఏమైనా సమస్యలు గుర్తించారా? బాయిలర్ల పనితీరుపై యాజమాన్యానికి ఏమైనా సూచనలు చేశారా? అని ప్రశ్నించారు.రిశ్రమల్లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ పరిశ్రమలో గతంలో ఏమైనా ప్రమాదాలు జరిగాయా అని ప్రశ్నించారు. ఊహాజనిత సమాధానాలు చెప్పవద్దని స్పష్టం చేశారు. ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. ప్రమాద ఘటనపై నివేదిక కోసం నిపుణులను నియమించాలని సూచించారు. నిపుణులతో చర్చించిన తర్వాతే సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు.

# పార్టీకి కార్యకర్తలే నిజమైన బలం

- అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపు
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు
- రెండు పార్టీలు అవినీతి, కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని దోచుకున్నాయని ఆరోపణ
- మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని భారాస అప్పుల్లోకి నెట్టిందని విమర్శ
- ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని ఫైర్



హైదరాబాద్,జూలై01,(నిజం చెపుతాం) కొత్త అధ్యక్షుడి ఎన్నిక విషయంలో పార్టీ అంతర్గత అంశాలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. బీజేపీలో పదవులు ముఖ్యం కాదని ఆయన అన్నారు. "రాష్ట్ర అధ్యక్షుడిగా ఎవరున్నా ఫర్వాలేదు. మన పార్టీకి కార్యకర్తలే నిజమైన నాయకులు, వాళ్లే మన బలం. నాయకత్వంలో ఎవరున్నా అందరూ ఐక్యంగా పనిచేయాలి" అని స్పష్టం చేశారు.రామచందర్‌రావు నాయకత్వంలో నేతలంతా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. అందరూ సమష్టిగా పని చేసి రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేసిన నేపథ్యంలో కిషన్ రెడ్డి వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.మంగళవారం హైదరాబాద్ శివార్లలోని మన్నెగూడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ, మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టిందని విమర్శించారు.

### మేడ్చల్ ఫార్మా కంపెనీలో

# బాయిలర్ పేలుడు..

- మేడ్చల్ పారిశ్రామికవాడలో ప్రమాదం
- ఆల్కలైడ్స్ బయో యాక్టివ్స్ ఫార్మా కంపెనీలో పేలిన బాయిలర్

**- ఘటనలో శ్రీనివాస్ రెడ్డి అనే కార్మికుడికి తీవ్ర గాయాలు**
**-హుటాహుటిన బాధితుడిని ఆస్పత్రికి తరలించిన సిబ్బంది**



మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని పారిశ్రామికవాడలో మంగళవారం నాడు ఒక ఫార్మా కంపెనీలో భారీ ప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో బాయిలర్ పేలి ఒక కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. మేడ్చల్ పారిశ్రామికవాడలోని ఆల్కలైడ్స్ బయో యాక్టివ్స్ ఫార్మా కంపెనీలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.పరిశ్రమలో కార్యకలాపాలు కొనసాగుతున్న సమయంలో బాయిలర్ ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలిపోయింది. ఆ సమయంలో సమీపంలో విధుల్లో ఉన్న శ్రీనివాస్ రెడ్డి అనే కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి.




### తెరుచుకున్న

# బాబ్లీ గేట్లు..

- సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెరుచుకున్న బాబ్లీ గేట్లు
- గోదావరి నదిలోకి నీటి ప్రవాహాన్ని ప్రారంభించిన అధికారులు
- మొత్తం 14 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల
- అక్టోబర్ 28 వరకు తెరిచే ఉండనున్న ప్రాజెక్టు గేట్లు

మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల మధ్య కీలకమైన బాబ్లీ ప్రాజెక్టు గేట్లను మంగళవారం అధికారులు ఎత్తారు. సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలను అనుసరించి, ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా జులై 1న గేట్లను తెరిచారు. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా ధర్మాబాద్ సమీపంలో గోదావరి నదిపై నిర్మించిన ఈ ప్రాజెక్టుకు ఉన్న 14 గేట్లను కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) అధికారుల పర్యవేక్షణలో ఇరు రాష్ట్రాల ఇంజనీర్లు పైకి లేపారు. దీంతో గోదావరి నదిలోకి నీటి ప్రవాహం మొదలైంది.సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు ప్రకారం ఏటా జులై 1 నుంచి అక్టోబర్ 28 వరకు బాబ్లీ ప్రాజెక్టు గేట్లను పూర్తిగా తెరిచి ఉంచాల్సి ఉంటుంది. ఈ కాలంలో ప్రాజెక్టులో నీటిని నిల్వ చేయకుండా, గోదావరి నది సహజ ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలి.

### బీజేపీ నూతన అధ్యక్షుడిగా రామచందర్‌రావు

# ఏకగ్రీవ ఎన్నిక

- గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరేయడమే తన లక్ష్యమని ప్రకటన
- తాను సౌమ్యుడిని కాదని, ప్రజా పోరాటాల్లో 14 సార్లు జైలుకు వెళ్లానని వెల్లడి
- కాంగ్రెస్ పార్టీ ఫేక్ న్యూస్ యూనివర్సిటీ నడుపుతోందని తీవ్ర విమర్శ
- పార్టీలో కొత్త, పాత తేడాల్లేవని, అందరూ కలిసి పనిచేయాలని పిలుపు
- అధికారమే లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం







### ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా

# చిక్కిన తహసీల్దార్

- రంగారెడ్డి జిల్లాలో వెలుగుచూసిన లంచం వ్యవహారం
- తహసీల్దార్, అటెండర్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు
- భూమి రిజిస్ట్రేషన్ కోసం లంచం డిమాండ్ చేసిన అధికారులు

### తెలంగాణ జలాల విషయంలో

# రాజీపడేది లేదు

- ప్రజాభవన్‌లో 'గోదావరి-బనకచర్ల'పై ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- తెలంగాణ జలాల విషయంలో రాజీపడేది లేదని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి రేవంత్

**గత పదేళ్లలో కేసీఆర్, హరీశ్ రావులే రాష్ట్రానికి నష్టం చేశారు**




హైదరాబాద్,జూలై01,(నిజం చెపుతాం) మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు 2015లో చేసిన సంతకాలే తెలంగాణ నీటి హక్కులకు మరణశాసనంగా మారాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్ర జలాల విషయంలో ఏమాత్రం రాజీపడే ప్రసక్తే లేదని, తెలంగాణ హక్కుల సాధన కోసం రాజకీయంగా, సాంకేతికంగా, న్యాయపరంగా పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం ప్రజాభవన్‌లో 'గోదావరి-బనకచర్ల' అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీరుపై రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "పదేళ్ల పాటు నీటిపారుదల శాఖను కేసీఆర్, హరీశ్ రావులే చూశారు. వారే రాష్ట్ర నీటి హక్కులను కాపాడతారని ప్రజలంతా భావించారు. కానీ దురదృష్టవశాత్తు వారి నిర్ణయాల వల్లే తెలంగాణకు తీరని నష్టం జరిగింది" అని ఆయన అన్నారు.

# భూమి రిజిస్ట్రేషన్ కోసం రూ. 10,000 లంచం: ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన తహసీల్దార్

తెలంగాణలో ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అవినీతిపై ఉక్కుపాదం మోపుతోంది. తాజాగా రంగారెడ్డి జిల్లాలో ఒక తహసీల్దార్, అటెండర్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. భూమి రిజిస్ట్రేషన్ కోసం రైతు నుంచి లంచం డిమాండ్ చేయడమే కాకుండా, ఆ మొత్తాన్ని స్వీకరిస్తుండగా వారిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు.రంగారెడ్డి జిల్లా, తలకొండపల్లి మండలంలో ఒక రైతు తన కుటుంబ సభ్యుల పేరిట 22 గుంటల వ్యవసాయ భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు తహసీల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించారు. అయితే, ఈ పనిని పూర్తి చేయడానికి తలకొండపల్లి తహసీల్దార్‌గా పనిచేస్తున్న బి. నాగార్జున, అదే కార్యాలయంలోని అటెండర్ యాదగిరి కలిసి బాధితుడి నుంచి రూ.10,000 లంచం డిమాండ్ చేశారు.అధికారుల తీరుతో విసిగిపోయిన బాధితుడు, నేరుగా ఏసీబీ అధికారులను సంప్రదించి తన గోడు వెళ్లబోసుకున్నారు. అతని ఫిర్యాదు ఆధారంగా ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగారు. ముందుగా అనుకున్న ప్రకారం, మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదుదారుడు రూ.10,000 ఇస్తుండగా అక్కడే మాటువేసిన ఏసీబీ అధికారులు వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లంచం సొమ్మును స్వాధీనం చేసుకుని, తహసీల్దార్ నాగార్జున, అటెండర్ యాదగిరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.లంచం అడిగితే ఫిర్యాదు చేయండి: ఏసీబీఈ సందర్భంగా ఏసీబీ అధికారులు ప్రజలకు కీలక సూచన చేశారు. ఏ ప్రభుత్వ అధికారి అయినా లంచం అడిగినా, వేధించినా భయపడకుండా తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. బాధితులు తమ టోల్ ఫ్రీ నంబర్ 1064 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (%ఐవశ్రీఖఅస్త్రుఖు ాజాఉదీ%) లేదా అధికారిక వెబ్‌సైట్ (%ష్ట్రుజూం://ఖఎ.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రజీ.ఱఅ%) ద్వారా కూడా తమను సంప్రదించవచ్చని అధికారులు వివరించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని ఏసీబీ స్పష్టం చేసింది.

## పాశమైలారం ఫ్యాక్టరీని పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి



పాశమైలారంలో పేలుడు సంభవించిన సిగాచీ కంపెనీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును, ప్రాణనష్టం ఎక్కువగా ఉండడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇంతకుముందు సిగాచీ ఫ్యాక్టరీని ఎప్పుడు తనిఖీ చేశారని అధికారులను ప్రశ్నించారు. ఈ ప్రమాదానికి కచ్చితమైన కారణం కనిపెట్టాలని ఆదేశించారు. నిపుణులతో దర్యాప్తు జరిపించి పేలుడుకు కారణమేంటనే వివరాలతో సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారుఉదయం సీఎం రేవంత్ రెడ్డి పాశమైలారం సిగాచీ ఫ్యాక్టరీ వద్దకు చేరుకున్నారు. ఆయనతో పాటు మంత్రులు వివేక్ వెంకటస్వామి, శ్రీధర్ బాబు, పొంగులేటి, దామోదర రాజనర్సింహ తదితరులు వెంట ఉన్నారు. అనంతరం ఆస్పత్రికి వెళ్లి క్షతగాత్రులను

## తెరుచుకున్న బాబ్లీ గేట్లు.. రైతులు, మత్స్యకారుల హర్షం

సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు ప్రకారం ఏటా జులై 1 నుంచి అక్టోబర్ 28 వరకు బాబ్లీ ప్రాజెక్టు గేట్లను పూర్తిగా తెరిచి ఉంచాల్సి ఉంటుంది. ఈ కాలంలో ప్రాజెక్టులో నీటిని నిల్వ చేయకుండా, గోదావరి నది సహజ ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలి. ఈ నిబంధనను అనుసరిస్తూ మంగళవారం ఉదయం అధికారులు గేట్లను ఎత్తారు. ప్రస్తుతం ప్రాజెక్టులో నీటిమట్టం 1,064 అడుగుల వద్ద ఉందని అధికారులు వెల్లడించారు.బాబ్లీ గేట్లు తెరుచుకోవడంతో దిగువన ఉన్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు రైతులతో పాటు గోదావరి నదిపై ఆధారపడి జీవించే మత్స్యకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో ఎగువ నుంచి వచ్చే వరద నీరు నేరుగా దిగువకు చేరనుండటంతో తమకు ప్రయోజనం కలుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో అధికారులు గోదావరి పరివాహక ప్రాంత ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. బాబ్లీ నుంచి నీటి విడుదల ప్రారంభమైనందున నదిలో నీటి ప్రవాహం క్రమంగా పెరిగే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల నది తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు, రైతులు, పశువుల కాపరులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి దరఖాస్తుపై సమగ్ర పరిశీలన

**- అర్హత కలిగిన అన్నింటికి సానుకూల పరిష్కారం**

**- భూభారతి పోర్టల్ లో దరఖాస్తుల నమోదు ప్రక్రియ పూర్తి**



FILE PHOTO

పాలేరు, జులై 01 ( నిజం చెపుతాం న్యూస్ )రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి అర్హమైన అన్నింటినీ సానుకూలంగా పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై సరైన విచారణ జరపాలని, సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలని అవసరమైన డాక్యుమెంట్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలన్నిటినీ ఒకే డాక్యుమెంట్ గా భూభారతి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. తిరస్కరణకు గురైన దరఖాస్తులను ఎందుకు తిరస్కరించవలసి వచ్చిందో అనే వివరాలను లిఖిత పూర్వకంగా దరఖాస్తుదారులకు అందించాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులపై మంగళవారం జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి గారు మాట్లాడుతూ 594 మండలాల్లో 10,226 రెవెన్యూ సదస్సులు నిర్వహించామని ఇందులో 8,27,230 దరఖాస్తులు వచ్చాయని ఇప్పటి వరకు 7,98,528 దరఖాస్తులను డేటా ఫార్మేట్ లో భూభారతి పోర్టల్ లో నమోదు చేయడం జరిగిందన్నారు. మిగిలినవాటిని కూడా ఒకటి రెండు రోజుల్లో పూర్తిచేస్తామన్నారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోభూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఈ చట్టం ద్వారా దశాబ్దకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో ఏప్రిల్ 17వ తేదీ నుంచి జూన్ 20వ తేదీ వరకు దశల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరిగిందన్నారు. సర్వే నెంబర్లలో లోపాలు పిపిబి, ఆర్వోఆర్, నాలా, ఆర్ .ఎస్ .ఆర్ సవరణ, అప్పీల్స్, కోర్టుకేసులు, పోడుభూములు తదితర 30 రకాల భూ సమస్యలపై 8.27 లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తే ధరణి పోర్టల్ మూలంగా తెలంగాణ ప్రజానీకం ముఖ్యంగా రైతాంగం ఎదుర్కొన్నసమస్యలు కళ్లకుకట్టినట్లు కనబడుతున్నాయన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన స్వార్థపూరితమైన ఆర్వోఆర్ చట్టం 2020 వల్ల ఇబ్బందులు పడిన తెలంగాణ ప్రజానీకానికి భూభారతి చట్టం ద్వారా విముక్తి కల్పిస్తామని ప్రకటించారు. కింది నుంచి పై స్థాయి వరకు మొత్తం రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక ఎజెండాగా తీసుకొని సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రైతుల సంతోషమే ధ్యేయంగా పనిచేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వంలో వారికి ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని, అంకితభావంతో సానుకూల దృక్పథంతో ఈ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని మంత్రి పొంగులేటి అధికారులకు సూచించారు.

## తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడిగా రామచందర్‌రావు ఏకగ్రీవ ఎన్నిక

తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే ఏకైక లక్ష్యమని, గోల్కొండ కోటపై కాషాయ జెండాను ఎగరేస్తామని ఆ పార్టీ నూతన అధ్యక్షుడు రామచందర్‌రావు స్పష్టం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన పార్టీ సభలో ఆయన తొలిసారిగా కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. తనను సౌమ్యుడిగా భావించవద్దని, ప్రజా సమస్యలపై పోరాటంలో తాను ఎప్పుడూ ముందే ఉంటానని ఆయన హెచ్చరించారుఅధికారమే లక్ష్యంగా పనిచేయాలిఎంతోమంది కార్యకర్తలు, నేతల త్యాగాల పునాదులపైనే బీజేపీ నేడు ఈ స్థాయిలో నిలిచిందని రామచందర్‌రావు అన్నారు. "ప్రజాస్వామ్యబద్ధమైన, వికసిత తెలంగాణ నిర్మాణం బీజేపీతోనే సాధ్యం. అందుకే ప్రజలు మనవైపు ఆశగా చూస్తున్నారు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగించాలి" అని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా వంటి జాతీయ నాయకత్వం సహకారంతో తెలంగాణలో పార్టీని మరింత ముందుకు నడిపిస్తానని ధీమా వ్యక్తం చేశారు.
నేను సౌమ్యుడిని కాదు.. పోరాటయోధుడిని
కొందరు తనను సౌమ్యుడిగా అభివర్ణిస్తున్నారని, కానీ అది నిజం కాదని రామచందర్‌రావు అన్నారు. "నేను సౌమ్యుడిని కాదు. విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యలపై పోరాడుతున్నాను. విద్యార్థుల హక్కుల కోసం పోరాడి 14 సార్లు జైలుకు వెళ్లాను. పోలీసుల లాఠీ దెబ్బలు తిన్నాను. ప్రభుత్వంపై నా పోరాటం ప్రజాస్వామ్య పద్ధతిలోనే ఉంటుంది. తెలంగాణ ప్రజల హక్కుల కోసం ఎంతవరకైనా పోరాడతాను" అని ఆయన స్పష్టం చేశారు.కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలరాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై రామచందర్‌రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "కాంగ్రెస్ పార్టీ ఒక ఫేక్ న్యూస్ యూనివర్సిటీని నడుపుతోంది. సోషల్ మీడియాలో బీజేపీ నేతలను లక్ష్యంగా చేసుకుని ట్రోల్ చేస్తున్నారు. వారి తప్పుడు ప్రచారాలను మనం సమర్థంగా తిప్పికొట్టాలి" అని ఆయన కార్యకర్తలకు సూచించారు.పార్టీలో అందరూ సమానమేప్రపంచంలోనే 14 కోట్ల సభ్యత్వాలతో అతిపెద్ద పార్టీ అయిన బీజేపీకి రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం గర్వంగా ఉందని రామచందర్‌రావు తెలిపారు. తాను అధ్యక్షుడిగా కాకుండా ఒక సాధారణ కార్యకర్తగానే పనిచేస్తానని చెప్పారు. "మన పార్టీలో కొత్త, పాత అనే తేడాలు లేవు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ బీజేపీ కుటుంబ సభ్యులే. పార్టీలోకి కొత్త రక్తం రావాలి. యువత, మహిళలు పెద్ద సంఖ్యలో బీజేపీలో చేరి పార్టీని బలోపేతం చేయాలి" అని ఆయన కోరారు. ప్రజలు, కార్యకర్తలు, నేతలు ఐక్యంగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు





**-వైద్యులకు శాలువతో ఘన సన్మానంలి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ జూలై 1 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత సేవా కార్యక్రమాలు భాగంగా.. డాక్టర్ డే దినోత్సవ సందర్భంగా మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పసునూరి భాస్కర్ (ఆంధ్రప్రభ చీఫ్ జనరల్ మేనేజర్) ఆదేశాల మేరకు వేణు రెస్టారెంట్ మిని పంక్షన్ హాల్లో మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులతో మన మణుగూరు మండలంలో ఉన్నటువంటి డాక్టర్స్ అందరిని ఆహ్వానించి మెమెంటో మరియు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మణుగూరు మణుగూరు ఎమ్మార్వో నరేష్ మణుగూరు పోలీస్ స్టేషన్ సిఐ పి నాగబాబు మణుగూరు సిసిల్ సప్లై డిటి శివకుమార్ డిటి రామారావుని ఆహ్వానించడం జరిగింది డాక్టర్స్ కోటేశ్వరరావు మధుసూదన్ రావు జయశ్రీ మేడం శశిధర్ పిల్లల డాక్టర్ బాలకృష్ణ డాక్టర్ సంజీవరావు.. మణుగూరు ప్రభుత్వ హాస్పిటల్ సూపరిండెంట్ సునీల్ ఆర్ ఎం ఒ సాయి మోహన్ ఆర్ ఎం ఒగౌరీ ప్రసాద్‌డాక్టర్ బుడగం రామకృష్ణ.. డాక్టర్ విరశేకర్.ఈ కార్యక్రమంలో మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దోసపాటి నాగేశ్వరావు.. సెక్రెటరీ మార్తి శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జలాల విషయంలో రాజీపడేది లేదు

గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీరుపై రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "పదేళ్ల పాటు నీటిపారుదల శాఖను కేసీఆర్, హరీశ్ రావులే చూశారు. వారే రాష్ట్ర నీటి హక్కులను కాపాడతారని ప్రజలంతా భావించారు. కానీ దురదృష్టవశాత్తు వారి నిర్లక్ష్యం వల్లే తెలంగాణకు తీరని నష్టం జరిగింది" అని ఆయన అన్నారు.కృష్ణా జలాల్లో మొత్తం 811 టీఎంసీలకు గాను తెలంగాణకు కేవలం 299 టీఎంసీలు చాలని, మిగిలిన 68 శాతం నీటిని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని 2015లో వారే సంతకాలు చేశారని రేవంత్ ఆరోపించారు.కృష్ణా నది పరివాహక ప్రాంతం ప్రకారం చూస్తే వాస్తవానికి తెలంగాణకే ఎక్కువ నీటి వాటా దక్కాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభమైన ప్రాజెక్టులను గత పదేళ్లలో పట్టించుకోకపోవడం వల్లే రాష్ట్రానికి కేటాయించిన 299 టీఎంసీల నీటిని కూడా పూర్తిగా వాడుకోలేని దయనీయ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం తమ ప్రాజెక్టులను పూర్తిచేసుకొని నీటిని తరలించుకుపోతోందని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని, నీటి హక్కుల పరిరక్షణలో వెనకడుగు వేసేది లేదని ఆయన తేల్చిచెప్పారు.

## ఆ రోజు ఏం జరిగిందంటే?: ఆపరేషన్ సిందూర్-ట్రంప్ జోక్యంపై జైశంకర్ వివరణ

భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. ఆ ప్రచారాన్ని ఆయన పూర్తిగా ఖండించారు. కాల్పుల విరమణ ఒప్పందం వెనుక జరిగిన అసలు వాస్తవాలను ఆయన ఒక అంతర్జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించారు.న్యూయార్క్ కేంద్రంగా పనిచేసే 'న్యూస్‌వీక్'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో జైశంకర్ మాట్లాడుతూ, మే 9వ తేదీ రాత్రి జరిగిన పరిణామాలను గుర్తుచేసుకున్నారు. "ఆ రోజు రాత్రి అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఫోన్ చేశారు. ఆ సమయంలో నేను ప్రధానితో పాటే ఉన్నాను. పాకిస్థాన్ నుంచి భారత్‌పై పెద్ద ఎత్తున దాడి జరిగే ప్రమాదం ఉందని వాన్స్ హెచ్చరించారు. ఒకవేళ పాక్ దుస్సాహసానికి పాల్పడితే అందుకు తగిన రీతిలో, దీటుగా బదులిస్తామని మోదీ ఆయనకు స్పష్టం చేశారు" అని జైశంకర్ తెలిపారు.ఆ తర్వాత జరిగిన ఘటనలను వివరిస్తూ "అనుకున్నట్టే ఆ రాత్రి పాకిస్థాన్ భారత్‌పై భారీ దాడికి తెగబడింది. అయితే, భారత బలగాలు ఆ దాడులను అత్యంత సమర్థవంతంగా, వేగంగా తిప్పికొట్టాయి" అని జైశంకర్ పేర్కొన్నారు. కాల్పుల విరమణకు దారితీసిన పరిస్థితులను ఆయన విడమరిచి చెప్పారు.ఆ మరుసటి రోజు ఉదయం అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో తనకు ఫోన్ చేసి, పాకిస్థాన్ చర్చలకు సిద్ధంగా ఉందని చెప్పినట్లు జైశంకర్ వెల్లడించారు. అయితే, ఆ తర్వాత కీలక పరిణామం చోటుచేసుకుందని ఆయన అన్నారు. "అదే రోజు మధ్యాహ్నం, పాకిస్థాన్ మిలటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్ (డీజీఎంవో) మేజర్ జనరల్ ఖసిఫ్ అబ్దుల్లా, భారత డీజీఎంవో రాజీవ్ ఘాయ్‌కు నేరుగా ఫోన్ చేశారు. కాల్పుల విరమణ ఒప్పందం పాటిద్దామని ప్రతిపాదించారు. అసలు జరిగింది ఇది" అని జైశంకర్ తేల్చిచెప్పారు. వాణిజ్యానికి, కాల్పుల విరమణకు భారత్ పరంగా ఎలాంటి సంబంధం లేదని ఆయన కుండబద్దలు కొట్టారుఆపరేషన్ సిందూర్-ట్రంప్ జోక్యంపై జైశంకర్ వివరణ

## పహల్గామ్ దాడి ఆర్థిక యుద్ధమే

ఇదే ఇంటర్వ్యూలో జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని జైశంకర్ ఒక 'ఆర్థిక యుద్ధ చర్య'గా అభివర్ణించారు. కశ్మీర్ లోయలో అభివృద్ధిని, శాంతిని ఓర్వలేకే ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడ్డారని ఆయన అన్నారు. "జమ్మూకశ్మీర్‌లో పర్యాటక రంగాన్ని దెబ్బతీయాలనే దురుద్దేశంతోనే ఈ దాడి చేశారు. మత ఘర్షణలు రెచ్చగొట్టేందుకు, పర్యాటకుల మతం అడిగి మరీ వారిని కాల్చి చంపారు.

# కేర్చిపల్లి గ్రామస్తుల శ్రమదాన కార్యక్రమం

**-రోడ్డుకు ఇరువైపుల కంపచెట్ల తొలగింపు**

వలిగొండ జూన్ 30 (నిజం చెపుతాం)మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామంలో గ్రామస్తులు స్వచ్ఛందంగా శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. బస్సు ప్రయాణానికి ఆటంకం కలుగకుండా కేర్చిపల్లి నుండి వెల్వర్తి గ్రామాల మధ్య రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లను గ్రామ ప్రజలు ఏకమై స్వచ్ఛందంగా తొలగించారు. ఈ శ్రమదాన కార్యక్రమంలో బర్మ జంగయ్య, చిన్నం రాములు, శీలోజు బిక్షపతి, నరసింహ చారి, వీరాచారి, వెంకట చారి, నరేంద్ర చారి, గంధం అమరేందర్, కళ్లెం అశోక్ రెడ్డి, లోడే సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# సురక్ష బీమా ప్రతి వ్యక్తికి ఉండాలి....

**- ఎల్ డి ఎం శివ రామకృష్ణ.**

తుర్కపల్లి, జులై 01(నిజం చెపుతాం) :ఆర్థిక అక్షరాష్యత కేంద్రం తుర్కపల్లి వారి ఆధ్వర్యంలో మండలం లోని దత్తయిపల్లి గ్రామం లో ఏర్పాటు చేసిన గ్రామ స్థాయి జన సురక్ష కార్యక్రమనికి ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా ఎల్ డి ఎం శివ రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...ప్రతి వ్యక్తి కి సురక్ష భీమా ఉండాలని,ప్రతి ఒక్కరూ ఆర్థికం అని, ఆర్థికం గా ఎదగాలి అంటే ముందుగ వస్తున్న ఆదాయం నుండి పొదుపు చేసుకోవటం అలవాటు చేసుకోవన్నారు.ఆ పొదుపు ఆర్ బి ఐ గుర్తింపు పొందిన సంస్థ లలో మాత్రమే చేసుకోవాలని, ప్రవేట్ వ్యక్తులను గని సంస్థలను గని నమ్మి మోసపోవద్దని అన్నారు.వృధా ఖర్చులు చేయకుండా తమ కుటుంబ అవసరాల కోసం మాత్రమే డబ్బులు ఖర్చులు పెట్టుకుని మిగతా డబ్బులు పొదుపు చేసుకోవాలన్నారు. ముఖ్యంగ మహిళలు స్వయం సహాయక సంఘాల నుండి తీసుకునే రుణాలు,ఆదాయ వనరులు పెంచుకునే విధంగా ఉండలని అని అన్నారు.బ్యాంకు ఖాతా లేకాకుంటే జరిగే నష్టాలను గురుంచి వివరిస్తూ,బ్యాంకు లో ఖాతా తెరవటం తో కలిగే ప్రయోజనాలు,రుణాలు,సాధారణ భద్రత పథకాలు ఖాతా దారునికి



లభిస్తాయని,18 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరూ భద్రత పథకాలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో లీడ్ బ్యాంకు ఆఫీసర్స్ వంశీ, నగేష్, సాయి కుమార్,మాజి సర్పంచ్ విసం రాజయ్య,మాజి ఉపసర్పంచ్ ఎరుకల వెంకటేష్ గౌడ్,మదర్ డైరీ చేర్మన్ గిద్దె సుధాకర్, గ్రామ పెద్దలు దేవరుప్పుల మల్లేష్,మాధవరం రాజయ్య, కొండం వెంకటేష్ గౌడ్, కారోబార్ ఎరుకల స్వామి గౌడ్ ఆర్థిక అక్షరాష్యత కేంద్రం కౌన్సిలర్స్ నాగరాజు, నవీన్ తదితరులు

# ఘనంగా పాపిరెడ్డి పదవీ విరమణ మహోత్సవం

డిండి జులై 01,నిజంచెపుతాం :డిండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ గా పనిచేస్తున్న పాపిరెడ్డి పదవీ విరమణ మహోత్సవం సోమవారం పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఇంచార్జ్ హెచ్ఎం తిరుపతయ్య అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి గోప్య నాయక్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని, విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా సేవలందించిన వారు చిరకాలం గుర్తుండిపోతారని అన్నారు. గత 36 సంవత్సరాల నుండి పవిత్ర ఉపాధ్యాయ వృత్తిలో వివిధ పాఠశాలల్లో పని చేస్తూ, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పాపిరెడ్డి సేవలు అనధికాలంలోనే ప్రశంసలందుతున్నాయి. మండల స్థాయి విద్యావ్యవస్థలో మాకందరికి తలమానికగా పనిచేసే మార్గదర్శిగా వ్యవహరించారని ఈ సందర్భంగా ఎంఈఓ గుర్తు చేశారు. గవర్నమెంట్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పాపిరెడ్డి సేవ లు ఆదర్శనీయమని పాఠశాల అభివృద్ధికి తీవ్ర కృషి సలిపారని గుర్తు చేశారు. పాఠశాల పక్షాన పాపిరెడ్డికి సన్మాన పత్రం సమర్పించే ఘనంగా సన్మానించారు. ఇన్చార్జి హెడ్మాస్టర్ తిరుపతయ్య మాట్లాడుతూ పాపిరెడ్డి నాయకత్వంలో మేము టీం స్పిరిట్ తో పనిచే సి ఉత్తమ ఫలితాలు సాధించామని తెలిపారు. . పాఠశాల మౌలిక సదుపాయాల కల్పనలో పాపిరెడ్డి పాత్ర ప్రశంసనీయమని పలువురు వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని



వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ టీచర్లు, పాపిరెడ్డి బంధుమిత్రులు, అధిక సంఖ్యలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి, నరసింహ, కర్ణ రెడ్డి , గోవర్ధన్, ముత్యాల శేఖర్ రెడ్డి, బ్రహ్మచారి, వి శేఖర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, గొడుగు శ్రీనివాస్, పవన్, పెంటావతి, పురుషోత్తం రెడ్డి ,శివప్రసాద్ రెడ్డి ,శంకరయ్య దుబ్బ రాకేష్ రెడ్డి, బచ్చిరెడ్డి, బీరం శ్రీనివాస్ రెడ్డి, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పాపిరెడ్డి రజిత దంపతులను ఘనంగా సన్మానించారు. విద్యార్థిని విద్యార్థులచే నిర్వహించబడిన సాంస్కృతి కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. సన్మాన గ్రహీత పాపిరెడ్డి మాట్లాడుతూ నా ఆహ్వానాన్ని మన్నించి పదవీ విరమణ సభకు హాజరై నాకు శుభాకాంక్షలు తెలిపి, సన్మానించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో మాలలకు ప్రాధాన్యత కల్పించాలి

చౌటుప్పల్,జూన్01(నిజం చెపుతాం):స్థానిక సంస్థల ఎన్నికల్లో మాలలకు అన్ని పార్టీలు ప్రాధాన్యత కల్పించాలని మాల మహానాడు మండలాధ్యక్షులు జువ్వి నర్సింహ,ప్రధాన కార్యదర్శి సంగెం నర్సింగరావు లు డిమాండ్ చేశారు. మంగళవారం చౌటుప్పల్ మండలం చింతలగూడెం,దామెర, తంగడపల్లి గ్రామలలో మాల మహానాడు గ్రామ శాఖ సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామినేటెడ్ పదవులలో మాలలకు ప్రాధాన్యత కల్పించడం లేదని ఆరోపించారు.ఎస్సీ వర్గీకరణతో మాలలకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు.మాలలు తమ హక్కుల కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నూతన కమిటీలను ఎన్నుకున్నారు. చింతలగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఆవుల గణేష్,ఉపాధ్యక్షుడుగా కట్ట రాజు,ప్రధాన కార్యదర్శి జువ్వి యాదయ్య,దామెర గ్రామ శాఖ అధ్యక్షుడిగా సాతిరి భానుచందర్, ప్రధాన కార్యదర్శిగా సాతిరి సురేష్, తంగడపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఇటీకమల్ల



మహేందర్,ప్రధాన కార్యదర్శిగా లక్కు నర్సింహా కమిటీ కార్యవర్గం సభ్యులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎడ్ల లింగస్వామి,కట్ట శంకరయ్య,జువ్వి రఘుపతి,దౌడీ యాదగిరి,జువ్వి శివ,గోలి స్వామి,నామ బాలరాజు,సరిపెల్లి యాదయ్య,సాతిరి రమేష్ వల్లబోతు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్లకు నాణ్యమైన వైద్యం అందించాలి





**- తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్**

చౌటుప్పల్,జులై1నిజం చెపుతాం):వివిధ రోగాలతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు నాణ్యమైన వైద్యం అందించాలని తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ అన్నారు.మంగళవారం రోజు చౌటుప్పల్ మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించారు. హాస్పిటల్ లోని మెడికల్,క్యాజువాలిటీ, ఐసీయూ,మెడికల్ కేర్, జనరల్ సర్జికల్ వార్డు, మెడికల్ స్టోర్, దయాలసిస్,ఎక్స్ రే తదితర వార్డులను సందర్శించారు. అనంతరం చికిత్స పొందుతున్న ఇన్ పేషెంట్,అవుట్ పేషెంట్,తదితరులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రి లో కావలసిన అన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు.నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ హస్పటల్ స్థితిగతులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.హాస్పటల్ ను పరిశీలించిన తర్వాత సంతృప్తి వ్యక్తం చేశారు.హాస్పిటల్ నిర్వహణ తీరు మంచిగా ఉందని కొనియాడారు.నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ తో మాట్లడారు.కాంట్రాక్టర్ కమిషనర్ కు నిర్మాణ పనులు చివరి దశకు వచ్చాయని త్వరగా పనులు పూర్తి చేసి ఇవ్వడం జరుగుతుందని కాంట్రాక్టర్ వివరించారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి మనోహర్, హాస్పిటల్ సూపర్డెంట్ చిన్నా నాయక్,డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ యశోద,డా: అలివేలు,డా:కాటమ్ రాజు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలి

**- ఎస్ఎఫ్ఐ ఆలేరు మండల కార్యదర్శి కాసుల నరేష్**

ఆలేరు జూలై 1 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు విద్యాసంస్థల లో విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ జరుగుతుందని ప్రైవేట్ విద్యాసంస్థల్లో షూ,బెల్టు,పుస్తకాలు అమ్ముతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని ఆలేరు మండల కార్యదర్శి కాసుల నరేష్ డిమాండ్ చేశారు.మంగళవారం రోజున ఆలేరు మండల కేంద్రం లోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు మండల వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీ విచ్చలవిడిగా జరుగుతుందని ప్రైవేట్ విద్యా సంస్థల్లో తల్లిదండ్రులతో సంప్రదించకుండా సమావేశం ఏర్పాటు చేయకుండా యజమాన్యమే సొంత నిర్ణయం తీసుకొని విచ్చలవిడిగా ఫీజులను తీసుకుంటున్నారని,విద్యా సంవత్సరంలో




షూస్,బెల్టులు,దుస్తులు అమ్ముతూ వ్యాపారం కొనసాగిస్తున్నారని విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని,విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని,ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు మద్దెల సాయి గణేష్,మండల నాయకులు సాయి తేజ,కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

తుర్కపల్లి, జూలై 1(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండల కేంద్రంలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య, గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి, గ్రామీణ వైద్యుడు బొడ్డు కృష్ణ లను రాజాపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఉప్పల రమేష్ శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి ప్రసాదాన్ని అందజేసి ఘనంగా సన్మానించి డాక్టర్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.



# విద్యుత్ ఘాతానికి గురై దున్న మృతి

ఆలేరు జూలై 1 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక గ్రామానికి చెందిన కడు పేద రైతు పారుపల్లి భాస్కర్ రెడ్డి కి చెందిన దున్నపోతు (దున్న ) మంగళవారం నాడు వ్యవసాయ బావి వద్ద విద్యుత్ గాతానికి గురై మృతి చెందింది.వ్యవసాయ పనులతో పాటు బ్రీడింగ్ కోసం కొనుగోలు చేసిన



రైతు.దున్న ఆకస్మిక మృతితో రైతు విశాదంలో మునిగిపోయాడు.విద్యుత్ అధికారులు,రైతుల సమక్షంలో పశువైద్యుడు డాక్టర్ పి.శ్రీనివాస్ పంచనామ నిర్వహించారు.కడు పేద రైతు భాస్కర్ రెడ్డి ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బాధిత రైతు ప్రభుత్వన్ని విజ్ఞప్తి చేశారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంబధిత అధికారులకు రైతులు విజ్ఞప్తి చేసుకున్నారు.

# బీజెపి పార్టీని విమర్శించే స్థాయి బీర్ల ఐలయ్యకు లేదు

తుర్కపల్లి, జూలై 1(నిజం చెపుతాం) : బీజెపి పార్టీని విమర్శించే స్థాయి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు లేదని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామ్ చందర్ రావు గత 40 సంవత్సరాలుగా బిజెపి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి కష్ట కాలంలో పార్టీని నిలబెట్టుకుంటూ, నక్సలైట్లతో పోరాడి పార్టీని నిలబెట్టారని అన్నారు. ఎన్నో పదవులను బాధ్యతగా నిర్వర్తించారని, అడ్వకేట్ గా పార్టీకి, పార్టీ కార్యకర్తలకు అండగా ఉన్నారని అన్నారు. అలాంటి గొప్ప



నాయకుని గురించి బీర్ల ఐలయ్య మాట్లాడడం సరికాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు దమ్ము లేక తెలుగుదేశం పార్టీ అధ్యక్షున్ని తీసుకొచ్చి కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుని చేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు యాట పెంటయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ చాంద్ పాషా, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బొల్లు నరసింహ యాదవ్, జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి ఏడుమూల ఆంజనేయులు, బీజేవైఎం మండల నాయకులు ప్రవీణ్ పాల్గొన్నారు.

# మహిళా సంఘాల నూతన పదాధికారుల శిక్షణ కార్యక్రమం

డిండి జులై 01, నిజంచెపుతాం :డిండి గుండ్లపల్లి మండల మహిళా సమాఖ్య రెండు రోజుల శిక్షణ కార్యక్రమమునకుమంగళవారము రోజున గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి హాజరై ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు మహిళలకు వి ఎల్ ఆర్ ,అద్దె బస్సులు,సోలార్ ప్లాంట్ లు,డ్రోన్ లు,ప్రమాద బీమా,లోన్ బీమా మరియు సెర్ప్ ( పేదరిక నిర్మూలన) అంశాలపై గ్రామీణ అభివృద్ధి అధికారి వివరించినారు. సంఘ బంధం వి ఓ ఓబీ (అధ్యక్షులు,కార్యదర్శి,కోశాధికారి) పదాధికారుల శిక్షణలో వారి విధులు,బాధ్యతలు మరియు సామాజిక






అంశాలు సంఘ జీవనోపాదుల పెంపుదలపై సుదీర్ఘంగా వివరించడం జరిగింది.అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి గారినీ ఘనంగా శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో(శిక్షణ) ఎం ఎస్ అధ్యక్షురాలు ఎనమల్ల అనిత,కార్యదర్శి జి.జయమ్మ,కోశాధికారి ఎం డి షబానా,ఎపిఎమ్ లు పురుషోత్తం,కమ్యూనీటి కోఆర్డినేటర్లు లు ఎం లక్ష్మయ్య,జీ వెంకటేశ్వర్లు,బి ఆంజనేయులు,ఎన్ మల్లేష్, సెర్ప్ సీనియర్ సీఆర్పీలు ఎ వజ్రమ్మ,బి పూలమ్మ,అకౌంటెంట్ శారద, కంప్యూటర్ ఆపరేటర్ కె.పీటర్ వివిధ గ్రామాల పదాధికారులు హాజరైనారు.

# భువనగిరి పురపాలక పరిధిలో నివేషణ స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూలై 01(నిజం చెపుతాం) సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు డిమాండ్ భువనగిరి మండల పట్టణ సంయుక్త కమిటీల సమావేశం మంగళవారం రోజు జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో కామ్రేడ్ ఎండి.బాబా అధ్యక్షతన జరిగినది.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు పాల్గొని మాట్లాడుతూ...భువనగిరి పట్టణ,మండల ప్రాంతంలో నిరుపేదలు 2వేల మంది ఇంటి అద్దెలు చెల్లిస్తూ నివాసాలు గడుపుతున్నారని వారికి 100గజాల స్థలంతోపాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భువనగిరి మండల ప్రాంత గ్రామాలలో కూడా ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారందరికీ రాలేదని అన్నారు గ్రామ కమిటీలు ఏకపక్షంగా నిర్ణయాలు చేస్తున్నారని స్థలాలు లేకుండా ఇంటి అద్దె చెల్లిస్తున్న వారికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు.ఇప్పటికైనా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పత్రాలు ఇవ్వాలని కోరారు.ప్రభుత్వ భూములు భువనగిరి పట్టణంలో మండల పరిధిలో ఉన్నాయని వాటిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. భువనగిరిలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పేదల కోసం ఇంటి నివేషణ స్థలాలు ఇవ్వాలని ఆందోళన చేసామని అన్నారు.ఈ వారంలో స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారిని క్యాంపు కార్యాలయంలో సిపిఐ ప్రతినిధి వర్గం కలిసి మెమోరాండం ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించామని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు కూడా ప్రస్తావించి పార్టీ బలమున్న ప్రాంతాలలో అభ్యర్థులను నిలబెడతామని వారికి కాంగ్రెస్ పార్టీ సహకారం ఇవ్వాలని కోరారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు అలాగే బిల్డింగ్ సెల్లార్లలో పార్కింగ్ మాత్రమే ఉండే విధంగా పురపాలక సంఘం అధికారులు చర్యలు తీసుకోవాలని కోరినారు.ఈ సమావేశంలో మహిలా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత,మండల కార్యదర్శి దాసరి లక్ష్మయ్య,భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్,మండల సహాయ కార్యదర్శి ఉడుత రాఘవులుకౌన్సిల్ సభ్యులు చింతల పెంటయ్య,చొప్పరి సత్తయ్య,బద్దం వెంకటరెడ్డి,సోమన ఐలయ్య,కోట శంకర్ బండిరాల వెంకటేశం,నాగపురి యాదగిరి,గుండెబోయిన స్వామి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత చిరందాసు ధనుంజయను ఘనంగా సన్మానించిన చౌటుప్పల్ వాసులు



చౌటుప్పల్,జులై 1 (నిజం చెపుతాం): స్వాతంత్ర సమరయోధులు,మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రపై డాక్యుమెంటరీ చిత్రాన్ని నిర్మించి,ఇటీవల అత్యంత ప్రతిష్టాత్మకమైన దాదాసాహెబ్ పాల్కే అవార్డును పొందిన పట్టణ కేంద్రానికి చెందిన పద్మశాలి సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు మరియు కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు చిరందాసు ధనుంజయను చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. కాలనీవాసులు,పట్టణ ప్రముఖులు చిరందాసు ధనుంజయ-భ్రమరాంబ దంపతులను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం మెమొంటోను బహుకరించి,సత్కార పత్రాన్ని బహుకరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్ర పై 29 నిమిషాల డాక్యుమెంటరీ నిర్మించడం గొప్ప విషయం అన్నారు. తాను నిర్మించిన డాక్యుమెంటరీ చిత్రానికి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో 12 అవార్డులతో పాటు ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన దాదాసాహెబ్ పాల్కె అవార్డు సైతం పొందడం ఈ ప్రాంతానికి ఎంతో గర్వకారణం అన్నారు.ఇదే స్ఫూర్తితో చిరందాసు ధనుంజయ అవార్డు-1996 పేరిట చేనేత కళాకారుల జీవనశైలి పై మరో చిత్రాన్ని రూపొందిస్తుండడం అభినందనీయమని కొనియాడారు.రానున్న రోజుల్లో ఈ ప్రాంతంలో ఉన్న ప్రధాన సమస్యలు,ఈ ప్రాంతంలోని వృత్తిదారులు,ప్రజల జీవనశైలి పై కూడా చిత్రాల నిర్మించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి ముత్యాల హనుమంత రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మండల సుభాష్ చంద్ర చారి,మాజీ అధ్యక్షులు ఢిల్లీ శంకర్ రెడ్డి,అయ్యాడపు ప్రతాపరెడ్డి,మాజీ కౌన్సిలర్లు తాడూరి శిరీష పరమేష్, పోలోజు శ్రీధర్ బాబు,కాలనీ కోశాధికారి వనం రాజు,ప్రతినిధులు ముటుకుల్లోజు ప్రభాకర్ చారి,ముత్యాల సత్తిరెడ్డి,అందోజు నాగభూషణం చారి,దౌడి సురేందర్ రెడ్డి,దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,దాసోజు సంపూర్ణ చారి,గోశిక స్వామి,సుంచు రాజు,గుర్రం నరసింహ,పోలోజు శ్రీనివాస చారి,కాట్రగడ్డ శ్రీనివాస్, చిలకల శ్రీనివాస్ యాదవ్, వర్కాల బాలసుబ్రమణ్యం,జల్ల రమేష్,దోర్నాల పాండు, చెరుకు మల్లేష్,మద్దూరి మురలీధర్ రావు,గుంటోజు జంగయ్య చారి,ఉయ్యాల జంగయ్య,జిల్లా బిక్షం,జిల్లా చంద్రం,బాలగోని లక్ష్మణ్,అయ్యాడపు అజిత, మందరోజు అమృత, ముటుకుల్లోజు నీరజ,వనం మమత,బైరు మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మెటీరియల్ ను సరసమైన ధరలకు అందించాలి

**- సిమెంటు,స్టీల్,కంకర, ఇటుక,రాయి, సప్లై దారులు సుతారి మేస్త్రీల తో సమీక్ష సమావేశం**

**- చౌటుప్పల్ ఎంపీడీవో బి.సందీప్ కుమార్**



చౌటుప్పల్,జులై 1(నిజం చెపుతాం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మెటీరియల్ కొరకు సిమెంటు,స్టీల్,కంకర, ఇటుక,రాయి అమ్మకందారులు మరియు సంబంధిత సుతారి మేస్త్రీలు,క్రషర్ యజమానుల రేటు నిర్ధారణ కొరకు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి.సందీప్ కుమార్ అధ్యక్షతన మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి మెటీరియల్ ను సరఫరా చేసే సంబంధించిన యజమానులను మెటీరియల్ ను అతి తక్కువ ధరలకు అందించాలని ఎంపీడీవో కోరారు.ఇందుకుగాను సంబందిత యజమానులు సానుకూలంగా అంగీకరించారు.అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన సామాగ్రి మరియు నిర్మాణంలో ఎవరైనా సరే నిబంధనను అతిక్రమించి అధిక రేట్లను డిమాండ్ చేసినట్లయితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ సమావేశంలో తహసిల్దారు బి.వీరాబాయి,హౌసింగ్ సహాయక ఇంజనీర్ ఎండి రాజీయుద్దిన్,మండల పంచాయతీ అధికారి వి.అంజిరెడ్డి,సబ్ ఇన్స్పెక్టర్ డి.నర్సిరెడ్డి తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**-టీజేయు జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి యూసుఫ్**



రాజపేట,జులై 1(నిజంచెపుతాం)జర్నలిస్టుల ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్(టీజేయు) జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి. యూసుఫ్ డిమాండ్ చేశారు. మంగళవారం రాజపేట మండల కేంద్రంలో నిర్వహించిన టీజేయు మండల స్థాయి సమావేశంలో పాల్గొని సందర్భంగా మాట్లాడుతూ.ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు,హెల్త్ కార్డులు, జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు చేయాలన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టీజేయు ఎప్పుడు ముందుండి పోరాటం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో జర్నలిస్టులు పెంట సత్యనారాయణ,మీస వెంకటేశం, తిరునహరి నరేష్, బూడిద నరేష్ తదితరులు ఉన్నారు.

# జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులకు సన్మానం



ఆలేరు జూలై 1 (నిజం చెపుతాం ) జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ స్వప్న రాథోడ్ తో పాటు ఇతర వైద్యులను సామాజిక సేవా కార్యకర్త గంగదారి సుధీర్ కుమార్ వైద్యులను ఘనంగా సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరి ప్రాణాలను కాపాడడానికి,ప్రజల ఆరోగ్యాలని ఎల్లప్పుడూ కాపాడేందుకు ఎంతోగానో శ్రమించేది వైద్యులే అని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు రమకోటేశ్వరరావు,స్వప్న,సంతోష్,ఆరోగ్య మిత్ర కాటమయ్య గౌడ్,సీనియర్ జర్నలిస్ట్ దూడల సాగర్ గౌడ్,సిబ్బంది ణేష్,ఊర్మిల,ప్రవీల,లక్ష్మారెడ్డ,జయమ్మ,అనిత,శ్రావణ్,వై నాగరాజు,కొలనుపాక మాజీ వార్డ్ మెంబర్ పుప్పాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్**



తుంగతుర్తి జులై 1 నిజం చెపుతాంసీజనల్ వ్యాధుల పట్ల గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమని తుంగతుర్తి ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్ అన్నారు. ప్రపంచ వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీళ్లను తాగాలని, దోమలు లేకుండా చూసుకోవాలన్నారు. జలుబు దగ్గు జ్వర లక్షణాలు ఉన్నట్లయితే దవాఖానాలోని డాక్టర్లను సంప్రదించాలని కోరారు. మండల ఆర్యవైశ్యులు మా మీద నమ్మకంతో మమ్మల్ని సన్మానం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజు, డాక్టర్ ఉపేందర్ డాక్టర్ మణిదీప్ డాక్టర్ వీణ ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు తాటికొండ సీతయ్య ,పోలవరపు సంతోష్, ఈగ లక్ష్మయ్య, తల్లాడ కేదారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం..



ఆలేరు జూలై 1 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ఎంపిలు మెడికల్ అండ్ హెల్త్ కేర్ సభ్యుల ఆధ్వర్యంలో వైద్యులు కేక్ కట్ చేసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం స్వీట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.ప్రతాప్ రెడ్డి,ఎం.రాజేశ్వర్,ఎలేందర్,బిక్షపతి,సత్యం,శేఖర్,నాగరాజు,రవి,ఎన్.వెంకటేష్,వెంకటేష్,హరీష్,వినోద్,భాను,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**- మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల,జులై 01(నిజం చెపుతాం న్యూస్): నీటిపారుదల శాఖ %ఢ% సివిల్ సప్లై శాఖ మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్కుమార్ రెడ్డి సహకారంతో నేరేడుచర్ల మండల పరిధిలోని దాసారం గ్రామానికి చెందిన పలువురికి సీ.ఎం. రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పంపిణీ చేయడం జరిగింది.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకట రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట రామారావు చేతుల మీదగా సాలయ్య 60 000, కోడి శ్రవణ్ 46000 ,సంకల మద్ది వెంక రెడ్డి 47,500, మొత్తం 1,53,500రూఈరోజు చెక్కులు ను లబ్ధిదారులకుఅందజేయడం జరిగింది . వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద వర్గాల వారికి ఆపదలో ఉన్నటువంటి వారికి హాస్పటల్లో చికిత్స కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంత్రివర్యులు ఉత్తమ్కుమార్ రెడ్డి సహకారంతో వేలాదిమందికి సహాయం అందించడం జరుగుతున్నది..ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట రామారావు పేర్వాల రంగారెడ్డి కొణతం రాంరెడ్డి మార్కెట్ డైరెక్టర్ మచ్చ శీను పగిడి నవీన్ కోన సత్యనారాయణ వీరబాబు సిరికొండ లక్ష్మణ్ భార్గవ సైదులు పెండెం హరిబాబు పెరమళ్ళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు లో తడి పొడి చెత్త వేరు చేయుట పై అవగాహన



ఆలేరు జూలై 1 (నిజం చెపుతాం) కమిషనర్ %ఢ% డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్ ల సూచన మేరకు 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులోని10వ వార్డు లో మంగళవారం నాడు తడి మరియు పొడి చెత్తను వేరు చేయుటకు అవగాహన కల్పించడం జరిగింది.అలాగే కొత్తగా ఇంటి నెంబర్లు విధించిన ఇండ్లకు భువన్ సర్వే చేయడం,సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించినైనది.పారిశుద్ధ్యం,చెట్ల పెంపకం మరియు సీజనల్ వ్యాధుల పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి,వాల్ పెయింటింగ్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించుట గాను మరియు 11,12 వార్డులో వాల్ పెయింటింగ్ ప్రారంభించడమైనది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్,మేనేజర్ బి.జగన్ మోహన్,వార్డ్ ఆఫీసర్లు,ఆర్పీలు,జవాన్లు మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# జిల్లాలో 60 వేల పశువులకు కృత్రిమ గర్భధారణ చికిత్సలు లక్ష్యం...

**- ఒక ఏడి, నలుగురు పశు వైద్యులు, 14 మంది వీఏ పోస్టులు ఖాళీ.**

**-పశుసంవర్ధక శాఖ జిల్లా వైద్య అధికారి శ్రీనివాసరావు.**



నేరేడుచర్ల జూలై 01 ( నిజం చెపుతాం న్యూస్):సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత సంవత్సరం 60 వేల పశువులకు, గేదెలకు ఉచితంగా కృత్రిమ గర్భధారణ చికిత్సలు చేయడమే లక్ష్యమని పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి డి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం నేరేడుచర్ల, దిర్శించర్ల వైద్యశాలలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో గణనీయంగా పశు సంపద పెంచేందుకు పశుసంవర్ధక శాఖ కృత నిశ్చయంతో ఉందన్నారు.గత ఏడాది 54 వేల పశువులకు కృత్రిమ గర్భధారణ చికిత్సలు చేశామన్నారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఐదు ఏరియా పశు వైద్యశాలలు, 41 ప్రాథమిక పశు వైద్యశాలలు, 42 సబ్ సెంటర్లు, నాలుగు మొబైల్ పశు వైద్య వాహనాలు, 80 మంది గోపాలమిత్రలు పశు వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. హుజూర్నగర్ ఏరియా ఆసుపత్రి అధికారి తో పాటు, మేళ్లచెరువు, జాన్ పహాడ్, దొండపాడు, తమ్మారం వైద్యశాలల్లో పశు వైద్యాధికారి పోస్టుల తో పాటు 17 విఏ పోస్టులకు 14 ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. సాగర్ సిమెంట్స్ ఆధ్వర్యంలో చిల్లేపల్లి, జాన్ పహాడ్ పశు వైద్యశాలల్లో కాంట్రాక్టు పై ఇరువురు సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. 75 శాతం సబ్సిడీతో ఐదు కేజీలు గడ్డి విత్తనాల బ్యాగులు అందుబాటులో ఉన్నాయని రైతుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం పశువులకు భీమా సదుపాయం అందుబాటులో లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ సురభి కళ్యాణ్ అభియాన్ పథకం క్రింద 10 లీటర్లు అంతకు పైగా పాలు ఇచ్చే గేదెల వివరాలు నమోదు చేస్తున్నామన్నారు.కర్ణాటక గుజరాత్ రాష్ట్రాలలో ఈ పథకం క్రింద నమోదు చేసుకున్న రైతులకు కేంద్ర ప్రభుత్వం పలు ప్రోత్సాహకాలను పైలెట్ ప్రాజెక్టుగా అందజేస్తుందన్నారు. హైదరాబాద్ రాజేంద్రనగర్ పశు వైద్య విశ్వవిద్యాలయం రూపొందించిన అత్యంత పోషక ఖనిజ లవణాలు కలిగిన మినరల్ మిక్చర్ ప్యాకెట్లను కేవలం కేజీ 50 రూపాయలకే అందిస్తుందని కోదాడ లోని పశు వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా గా ఉండాలని ఏదైనా వ్యాధి సంక్రమిస్తే రైతులు వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో నేరేడుచర్ల పశు వైద్య సహాయ సంచాలకులు కే సత్యనారాయణ సిబ్బంది ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు....

# సార్వత్రిక సమ్మెకు మద్దతు ఇవ్వాలి

**- ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారికి సమ్మె నోటీస్ అందజేసిన.**

**- సిఐటియు. నాయకులు రామూర్తి.**



నేరేడుచర్ల, జూలై 01(నిజం చెపుతాం న్యూస్):ఈనెల 9న దేశ వ్యాప్తంగా చేపట్టే సార్వత్రిక సమ్మెకు మద్దతు ఇవ్వాలని కోరుతూ మంగళవారం నేరేడుచర్ల పీహెచ్సీలో వైద్యాధికారి పున్న నాగణి కి సీఐటీయు ఆధ్వర్యంలో సమ్మె నోటీసును అందజేసి మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయు మండల కన్వీనర్ నీలా రాంమ్మూర్తి, ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తులసి, యశోద, లక్ష్మీ, మంజుల, స్వర్ణ, ధనలక్ష్మి, జ్యోతి, స్వప్న తదితరులు ఉన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారులకు అందజేసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున రావు



హుజూర్ నగర్ జులై 1 నిజం చెపుతాం న్యూస్మం త్రి ఉత్తమ్ సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకి అందజేసిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ రావు, ఉపాధ్యక్షులు, కోడి ఉపేందర్ యాదవ్ హుజూర్ నగర్ రెండో వార్డ్ మల్లన్న నగర్'కు చెందిన జక్కుల నవ్య, షైక్ హుస్సేన్ బీ కి కొన్ని నెలల క్రితం అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చేరగా వారికి మన ప్రియతమ నేత మంత్రి వర్యులు నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన 50 వేల రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకి అందజేయడం జరిగినదిలి

# బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం




హుజూర్ నగర్ జులై 1 నిజం చెపుతాం న్యూస్ గోవిందపురంలో ఏఐటీయూసీ అనుబంధం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ఈనెల జులై 9 వ తారీఖున తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ.కార్మికులు సమ్మె చేసే హక్కును కాలరాస్తూ 8 గంటలు పని విధానాన్ని తీసివేసి 12 గంటలకు పెంచుతూ పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలు రద్దు చేస్తూ పూర్తిగా యజమాన్యాలకు సహకరిస్తూ చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోళ్ల తీసుకురావడం ద్వారా కార్మిక వర్గానికి తీరని అన్యాయం జరుగుతుంది అని 9 వాతారీఖున జరిగే సార్వత్రిక సమ్మె విజయాంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెట్టి ప్రసాదు మండల అధ్యక్షులు ముడుసు పాపారావు బొప్పన రాజు మెండెం రాము లక్కుల్ల నరేష్ దాసరి ధనమూర్తి తెల్లమల్ల మధు గంపల కొండలు విటిమల్ల మట్టయ్య తుమ్మకోమా నాంజి కామల్ల సుందర్రావు దాసరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఘన సన్మానం..

**- లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల, జులై 01(నిజం చెపుతాం న్యూస్):జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో నేరేడుచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పున్న నాగిని, డాక్టర్ శృతి,డాక్టర్ సౌమ్యశ్రీ, బస్తీ దవాఖాన డాక్టర్ సాయిరాం తదితరులకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి నేతృత్వంలో సన్మానం జరిగింది. వారు మాట్లాడుతూ వైద్యులు సమాజానికి ఎనలేని సేవలందిస్తున్నారని, వారిని గౌరవించడం మన సమాజ బాధ్యత. వారి సేవలు ఎనలేనివి అని వారు సమాజంలో గొప్ప ఉన్నతమైన స్థానాన్ని పొంది అందరి మన్ననలు పొందుతున్నారని వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ సీతారామరెడ్డి, డిస్టిక్ చైర్పర్సన్ బట్టు మధు, ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్, కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు, పూర్వ అధ్యక్షులు రామస్వామి, కందిబండ శ్రీనివాస్, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, కీత కనకయ్య, బాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్లుకి సన్మానం




హుజూర్ నగర్ జులై 1 నిజం చెపుతాం న్యూస్ జై వాసవి జై జై వాసవి డాక్టర్స్ డే సందర్భంగా వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ లెజెండ్ హుజూర్నగర్ వారి ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్ లో పది మంది డాక్టర్లకు సన్మానం చేయడం జరిగింది డాక్టర్ ప్రవీణ్ డాక్టర్ రవి డాక్టర్ సతీష్ రెడ్డి డాక్టర్ అమృత్ డాక్టర్ వనజ డాక్టర్ శేఖర్ డాక్టర్ కామిశెట్టి సతీష్ కుమార్ డాక్టర్ జాన్ మొహమ్మద్ గార్లకి సన్మానం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు సెక్రటరీ వీరవెల్లి కొండలు వనిత క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు నిత్యశ్రీ గీత వరలక్ష్మి గోపి ప్రవీణ్ సతీష్ దయాకర్ నరసింహారావు నానీ కొండలరావు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు క్రీడా సామాగ్రి మరియు దుస్తుల పంపిణీ




గరిడేపల్లి జులై 1(నిజం చెపుతాం) మంగళవారం రోజు గరిడేపల్లి మండలం పరెడ్డిగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఆశ్రీ సొసైటీ ఆధ్వర్యంలో 30 మంది విద్యార్థులకు 19 వేల విలువగల క్రీడా సామాగ్రి మరియు దుస్తులు నోట్ బుక్స్ పెన్స్ పంపిణీ చేశారు. దాతలు కందుల పూర్ణి రామ్ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగకరమైన వస్తువులను అందజేయడం చాలా సంతోషంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు తమ సంస్థ తరఫున నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ ఆయకట్టుకు నీటి విడుదల తేదీలను వెంటనే ప్రకటించండి

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు**




గరిడేపల్లి జులై 1(నిజం చెపుతాం) వానాకాలం సీజన్ ప్రారంభమై రైతులు ముమ్మరంగా వ్యవసాయ పనులు చేసుకుంటున్నందున సాగర్ ఆయకట్టుకు నీటి విడుదల తేదీలను వెంటనే ప్రకటించి ప్రభుత్వం రైతులకు అండగా నిలబడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోరారు. మంగళవారం రోజు గరిడేపల్లి మండల కేంద్రంలో జరిగిన సిపిఐ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కృష్ణా నది పరివాహ ప్రాంతంలో భారీగా వర్షాలు పడుతూ జూరాల ప్రాజెక్టు నిండి శ్రీశైలం ప్రాజెక్టు నిండటానికి దగ్గరలో ఉన్నందున, సాగు నీటికి ఇక ఏ మాత్రం ఇబ్బంది ఉండదని అర్థం అవుతున్నందున, ప్రభుత్వ పెద్దలు సాగర్ ఆయకట్టుపై దృష్టి పెట్టి వెంటనే నీటి విడుదల తేదీలను ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ వానాకాలం సీజన్లో రైతులకు ఎరువుల కొరత రాకుండా చూడటానికి ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా యూరియా కొరత రాకుండా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య ఏఐటీయూసీ జిల్లా నాయకులు త్రిపురం సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజిరెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, మామిడి శ్రీను, చేవా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైద్యుల దినోత్సవం..



గరిడేపల్లి జులై 1(నిజం చెపుతాం) మంగళవారం రోజు గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్స్ డే సందర్భంగా సిబ్బంది అందరూ డాక్టర్ వి నరేష్, ఆయుర్వేదిక్ డాక్టర్ అనిత లను శాలువా, పూలమాలల తో ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనమందరం ప్రజలకు అందుబాటులో ఉండే వారికి ఆరోగ్య సేవలు అందించాలన్నారు. అంకిత భావంతో సేవలు నిర్వర్తించాలన్నారు. అప్పుడే మనకు సరైన గుర్తింపు లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.ఎన్ శారద, సూపర్వైజర్ స్ ఎన్ అంజయ్య గౌడ్, వెంకటరమణ, సీనియర్ అసిస్టెంట్ కలీం ఎం ఎల్ హెచ్ పి లు, అశోక్, సాయి, స్టాఫ్ నర్స్ యశోద, ఎల్ టి ఉపేందర్ ఫార్మసిస్ట్ కృష్ణ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఎ ఎన్ ఎం లు సరస్వతి, కవిత, అరుణ, అంజలి, సైదమ్మ, రాజకుమారి, విజయ, రేణుక, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం



హుజూర్నగర్ మండలం జూలై 1 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ మండలం బూరుగడ్డ శ్రీ ఆది వరహ లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి వివేక్షేత్రములు ఈరోజు క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకము. 108 తమలపాకులచే ఆకు పూజ గంధం సింధూరం పానకం వడపప్పు పండు నారికేళము పులిహోర వడమాల ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజ కార్యక్రమం ఈరోజు మంగళవారం ఉదయం 9 గంటలకు జరిగినది ఈ కార్యక్రమానికి సహకరించిన వారు ములుగు సాయి చరణ్ రమాదేవి దంపతులు గింజలు నరేందర్ రెడ్డి వాసవి దంపతులు కుమ్మరి కుంట్ల వెంకట్ నారాయణ ధనలక్ష్మి దంపతులు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగని గురవయ్య ధర్మకర్తలు గంధం అంజయ్య తిరిపిశెట్టి హరీష్ కుమార్ వేముల నరసింహారావు కోల కృష్ణ ప్రసాద్ హనుమంతరావు మేరక కవిత మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ఆలయ అర్చకులు హరీష్ కుమార్ ఆచార్యులు పి శ్రీనివాసచార్యులు మరియు సురభి సైదులు జి గోవింద్ రెడ్డి సత్యనారాయణ వెంకటేశ్వర్లు కోటేశ్వరరావు వెంకన్న ప్రదీప్ లక్ష్మీ అనసూయమ్మ లక్ష్మీ పుష్ప అరుణమ్మ ప్రసన్న పార్వతి మరియు సిబ్బంది సంఖ్యలు పాల్గొన్నారు

# విలేజస్ ఇన్ పాట్నర్షిప స్వచ్ఛంద సంస్థ వారు విద్యార్థికి 5000/- రూపాయలు నగదు బహుమతి

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 1 ( నిజం చెపుతాం) తేదీ 01 -7- 2025 మంగళవారం రోజు ఎస్ ఆర్ గార్డెన్ లో విలేజెస్ ఇన్ పాట్రసిప స్వచ్ఛంద సంస్థ వారు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి బాలిక విద్యను ప్రోత్సహించే సంకల్పంతో తెలుగు మాధ్యమం ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో మండల స్థాయి ప్రథమ స్థానంలో నిలిచిన బాలికలకు నగదుబహుమతులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ విద్యార్థిని టీ మనీషా 5000 రూపాయల నగదు ప్రశంసా పత్రము విద్యార్థులకు తల్లిదండ్రులకు గ్రామ సర్పంచ్ కు ప్రధానోపాధ్యాయురాలకు మొక్కలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి జిల్లా సైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్ పాల్గొన్నారు

# మహా న్యూస్ కార్యాలయం పై దాడిని ఖండిస్తూ నారాయణఖేడ్ జర్నలిస్టు జేఏసీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ






సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జులై 01(నిజం చెపుతాం)మహా న్యూస్ కార్యాలయం పై దాడిని ఖండించిన ఖేడ్ జర్నలిస్ట్ జేఏసీ
మీడియా స్వేచ్ఛను కాపాడుకుందాం - మంగళవారం నిరసన కార్యక్రమంసంగారెడ్డి జిల్లా:-నారాయణఖేడ్ పట్టణంలో నారాయణఖేడ్ జర్నలిస్ట్ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించి ఆర్డీఓ గారికి మెమొరండం అందజేసిన జార్నలిస్ట్ సంఘాలు స్థానిక గెస్ట్ హౌస్ నుండి రాజీవ్ చౌక్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి ఆర్డీవో గారికి మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ నాయకులు మాట్లాడుతూ... హైదరాబాద్‌లోని మహా న్యూస్ టీవీ కార్యాలయంపై టీఆర్ఎస్ కార్యకర్తలు జరిపిన దాడిని ఖేడ్ జర్నలిస్ట్ జేఏసీ తీవ్రంగా ఖండించింది. ఈ దాడిని మీడియా స్వేచ్ఛపై దాడిగా అభివర్ణిస్తూ,అది పాశవిక చర్యగా విమర్శించారు.మీడియా కథనాలపై అభ్యంతరాలుంటే చట్టపరంగా స్పందించాలి కానీ భౌతిక దాడులకు దిగడం కంటే దుర్మార్గం మరొకటి లేదు అని ఖేడ్ జర్నలిస్ట్ జేఏసీ ప్రతినిధులు పేర్కొన్నారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.మీడియా హక్కులకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# నిమ్స్ ఆసుపత్రి డాక్టర్లను సన్మానించిన అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్జులై 1 (నిజం చెపుతాం)అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంజాల శ్రావణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిమ్స్ ఆసుపత్రి పంజాగుట్టలో మంగళవారం ఉదయం నిమ్స్ ఆసుపత్రి డైరెక్టర్ నగరి బీరప్ప సీనియర్ ప్రొఫెసర్ డైరెక్టర్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ పద్మ గౌడ్ అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జ్ ఆస్పత్రి డాక్టర్లకు మర్యాద పూర్వకంగా శాలువాతో సన్మానం ఐ హెచ్ ఆర్ ఓ మెమెంటో( జ్ఞాపిక) ను ప్రధాన%శీ% చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హీరో సుమన్ , సర్దార్ పాపన్న సినిమా హీరో ట్రస్ట్ చైర్మన్ పంజాల జైహింద్ గౌడ్, మాజీ అధ్యక్షులు అగిరప్ప,ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ తెలంగాణ అధ్యక్షులు మహమ్మద్ అఫ్జల్ ఐ హెచ్ ఆర్ వో ప్రధాన కార్యదర్శి పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ రాజేందర్ రెడ్డి, మాస్టర్ జి, అనురాధ గౌడ్ ముధగోని రామ్మోహన్ గౌడ్ అడ్వకేట్ తీగల రామన్న, ఐ హెచ్ ఆర్ వో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మీడియా సెల్ అధ్యక్షులు నరసింహారెడ్డి, కలకొండ సత్యం చారీ మేడ్చల్ జిల్లా ఐ హెచ్ ఆర్ వో అధ్యక్షులు, కార్తీక్ అయ్యర్ ఓ సోషల్ మీడియా ఇంచార్జ్, లింగస్వామి శ్రీనివాస్. పండుగ రేఖ తదితరులు పాల్గొన్నారు,






# అనంతయ్య కుటుంబం కి ఆర్థిక సాయం అందించిన ఆకారపు అరుణ్ పటేల్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 1 (నిజం చెపుతాం) హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ కి చెందిన అన్యం అరుణ్ వల తండ్రి అన్యం అనంతయ్య వెంకట్ రెడ్డి నగర్ ఆటో యూనియన్ లీడర్ 35 ఏండ్ల నుండి వున్న అనంతయా అకాల మృతి.. నివాళి అర్పించిన ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ఈ కార్యక్రమం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ , రఘు పటేల్,గణేష్, సంపత్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పుస్తకాల పంపిణీ

**- మధుర చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూలై 1 (నిజం చెపుతా%శీ%)ఉప్పల్ నియోజకవర్గం, చిల్కానగర్ డివిజన్ లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల( జెడ్పిహెచ్ఎస్) లో పేద విద్యార్థిని విద్యార్థులకు మధురా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత నోట్ బుక్కులు ప్లేట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రాగిడి లక్ష్మారెడ్డి హాజరై పేద విద్యార్థులకు బుక్స్ ప్లేట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గజ్జెల సత్యరాజ్ గౌడ్,స్కూల్ ప్రిన్సిపాల్, టీచర్స్ సిబ్బంది విద్యార్థులు, బి ఆర్ ఎస్



పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని- ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి

భద్రాచలం జులై 1 (నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ , షాజ్ బ్లడ్ ఆర్గనైజేషన్ మరియు శ్రీ సీతారామ ఆటో అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు మాదక ద్రవ్యాల పై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగినది.ఈ అవగాహన సదస్సులో ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి ,పట్టణ ఎస్ఐలు రామకృష్ణ ,స్వప్నలు మాట్లాడుతూమాదకద్రవ్యాలు యువతను , ప్రజల జీవితాలను నాశనం చేస్తాయని,వాటి నిదరిచేరనీయవద్దని అన్నారు.మాదక ద్రవ్యాలను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలనికోరారు.మాదకద్రవ్యాల





మత్తులో యువత పడరాదని, అక్రమ రవాణా అరికట్టడానికి బాధ్యత చేపట్టాలని వారు సూచించారు. అలాగే సమాజం పట్ల ప్రతి ఒక్కరు కూడా బాధ్యతగా నడవాలని కోరారు. మాదకద్రవ్యాల మత్తులో యువత పడరాదని, అక్రమ రవాణా అరికట్టడానికి ప్రతీ ఒక్కరు బాధ్యత చేపట్టాలని ఆయన సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా అమ్మకం తెలిసిన యెడల పోలీస్ శాఖకు సంవత్సరం ఇవ్వాలని కోరారు. డ్రైవర్స్ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొప్పుల.మురళి, షాజ్ బ్లడ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు మహ్మద్ సింద, శ్రీ సీతారామ ఆటో అసోసియేషన్ అధ్యక్షులు రాయల.శ్రీను,రామ్మూర్తి, రాంబాబు ఆటో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఈ రహదారిని పట్టించుకునే నాధుడే లేడా..





**-ఎన్నికల అప్పుడే నాయకులు కనబడతారా...**
**-వర్షాకాలం వస్తే.. నరకయాదనినే...**
**-మూడు గ్రామాల ప్రజల ఆవేదన..**

చర్ల జులై 1 (నిజం చెపుతాం). తేగడ నుండి గొమ్ముగూడెం రహదారి అధ్వానంగా మారింది. గత 15 ఏళ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఆయాంలో. స్వర్గీయ భద్రాచలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కుంజ సత్యవతి ప్రధానమంత్రి సడక్ యోజన పథకం. ద్వారా తేగడనుండి మేడే వాయి. కాలనీ మేడివాయి. కొత్త గట్ల గొమ్ముగూడెం. గాంధీ నగరం. వరకు ఒక కోటి రూపాయల వ్యయంతో సుమారు మూడు కిలోమీటర్ల వరకు బీటీ.సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు రోడ్డు నిర్మాణం చేపట్టి సుమారు 15 ఏళ్లు గడిచింది అప్పటి నుండి ఇప్పటివరకు ఆ రోడ్డును పట్టించుకునే నాధుడే లేడు.. పెదవి విరుస్తున్నారు. ప్రభుత్వాలు మారిన ఆ రోడ్డు పరమత్తులకు నోసుకోని పరిస్థితి. గోదావరి వరదల కారణంగా రోడ్డు కొట్టుకుపోయి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ఆ రోడ్డు గుండా వెళ్లాలంటేనే ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.. వాహనదారులకు వర్షాకాలం వస్తే ప్రాణ సంకటంగా మారింది. పెద్ద పెద్ద గుంతల కారణంగా స్కూల్ కు వెళ్లే విద్యార్థుల ఆటో బోల్తా పడిన సంఘటనలు కూడా ఉన్నాయి.- ఎన్నికల వస్తేనే నాయకులు కనబడతారా..- ఎన్నిక లు వస్తేనే గ్రామాల్లో నాయకులు కనబడతారా. లేకుంటే ఇటువైపు తిరిగి చూడరా అంటూ ప్రజలు మండిపడుతున్నారు. ఓట్ల కోసం గ్రామాల్లోకి వచ్చి కల్లబొల్లి మాటలు చెబుతూ ఓట్ల కొరకు ప్రజలను మోసం చేస్తు గెలిచాక తిరిగి అటువైపు తిరిగి చూసిందే లేదంటూ ఆయా గ్రామాల ప్రజల ఆరోపిస్తున్నారు ఏ పార్టీ గెలిచినా ఈ రహదారి మాత్రం బాగుపడింది లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు- - వర్షాకాలం వస్తే నర యాదనే..- ఈ రహదారి గుండా మూడు కిలోమీటర్లు తేగడకు రావాలంటే వర్షాకాలం వస్తే నరకయాదనే. రద్దీగా రైతు వారి ట్రాక్టర్లు స్కూలు బస్సులు. ఆటోలు తిరగడం వలన చిన్నపాటి జల్లులకే మట్టి రోడ్డు కంటే అధ్వానంగా మారింది. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వ స్పందించి తేగడ నుండి గాంధీనగరం వరకు రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే

**- శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావుని ఘనంగా సన్మానం.**

భద్రాచలం జులై 1(నిజం చెప్పుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:డాక్టర్స్ డే ను పురస్కరించుకొని ఒక డాక్టర్ గా నియోజకవర్గంలో రోగులకు ఎనలేని సేవలు అందిస్తూ, మరోపక్క శాసనసభ్యునిగా ప్రతి ఒక్క పేదవాడి సమస్యను తీర్చేందుకు అనునిత్యం శ్రమిస్తున్నటువంటి డాక్టర్ తెల్లం వెంకట్రావు,నినియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి సీతారామచంద్రస్వామి వారి పట్టాభిషేక ప్రతిమను అందించి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ యొక్క సన్మాన కార్యక్రమంలోటిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్,అరికెల తిరుపతిరావు, ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ



వెంకటేష్, ఓబీసీ సెల్ నాయకులు రాగం సుధాకర్,మాగపు రాజు, ఆర్జీ సోషల్ మీడియా అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, బంబోతుల రాజీవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆకుల వెంకటరమణ, భీమవరపు వెంకట్ రెడ్డి, చిట్టిబాబు దొర, గూడపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ముంపుకి గురి అయ్యే ప్రజల కోసం ముందస్తు చర్యలు చేపట్టాలి....

భద్రాచలం జులై 1 (నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ముంపుకి గురి అయ్యే ప్రజలకోసం ముందస్తుచర్యలుచేపట్టాలి.ఎటపాక మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుఎటపాక మండల తాసిల్దారు,ని జడ్పిటిసి ఉబ్బ సుష్మిత ఎంపీపీ కాక కామేశ్వరి వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు ఆకులవెంకటరామారావు( పెద్దోడు) గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి కలిసి రాబోయే వరదల సమస్య లపై బఫర్ స్టాక్ మరియు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని అలాగే ముంపు గురి అయ్యే గ్రామాలను గుర్తించి చుట్టూ నీళ్లు వచ్చిన గ్రామాల వరద బాధితుల ప్రజలకు కూడా సహాయం చేయాలని మరియు పశువుల దానా ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు దామర్ల రేవతి,కాకా వెంకట్, శీలం నాగేశ్వరరావు,తోట శివకుమార్



ఆకుల దయాకర్ కోడూరునవీన్ కుమార్,చల్లమని కొరకాసుల సూర్యప్రకాశరావు మర్మం రాంబాబు మాటూరి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాన్ని నిలబెట్టే వైద్యులు దేవుడితో సమానం

**- సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి**
**- డాక్టర్స్ డే సందర్భంగా ప్రభుత్వ వైద్యులకు ఘన సన్మానం**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిమణుగూరు : జూలై 1 నిజం చెపుతాం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సమాజంలో సమర్థులైన వైద్యులు ఎందరో ఉంటారని,వారిలో సేవాభావం కలిగిన వైద్యులు కొందరే ఉంటా రని, సమర్థత, సేవా భావం రెండూ ఉన్న వైద్యులు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో చల్లని చూపుతో నిరు పేదలకు 24 గంటల పాటు వైద్య సేవలను అందించడం ఏజెన్సీ ప్రాంతప్రజల అదృష్టమని,ప్రముఖ సామాజిక కార్యకర్త, న్యాయవా ది కర్నె రవి అన్నారు.డాక్టర్స్ డే సందర్భంగా మంగళవారం వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో ఆస్పత్రి సూపరిండెంట్ సునీల్ మంజేకర్, ఆర్ఏంఓ లు డాక్టర్. సాయి మోహన్, డాక్టర్. ఎం. గౌరీ ప్రసాద్, వైద్యులు శ్రీదేవి, ప్రేమ్ రెడ్డి, పద్మ, పావని, ప్రసాద్, నిఖి ల్, కృష్ణ శ్రీ, స్వాతి లను తెలంగా ణ ఉద్యమకారుడు వలసాల వెంకట రామారావు, నరేందర్ తో కలసి ఘనంగా సత్కరించి శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం రవి మాట్లాడుతూ..ఆస్పత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్న వైద్యుల సేవలను ప్రజలు మరచిపోరని ప్రశంసించారు. డబ్బులకంటే సేవే ముఖ్యమనుకునే డాక్టర్లకు సమాజంలో మంచి గౌరవం, గుర్తింపు తప్పక లభిస్తుందన్నా రు. దేవుడు ప్రాణం పోస్తే.. ఆ ప్రాణాలు నిలబెట్టే సత్తా వైద్యుల కే ఉందన్నారు. వైద్య వృత్తి.. పవిత్రమైంది అని సమాజంలో వైద్యుడంటే ఎంతో గౌరవం ఉందన్నారు. వైద్య వృత్తిని సేవా దృక్పథంతో చేస్తే పేరు ప్రఖ్యాతు లు వస్తాయని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు యువ వైద్యుల చేతి లో ఉందని, ప్రజలకు నేరుగా సేవ చేసే అవకాశం ఒక్క వైద్యులకే ఉందన్నారు.అలాంటి వైద్యు లకు ప్రజలు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దెల తిరుమలరా వు,వెంక ట్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నా రు.

# వనమహోత్సవంలో రామాలయం అర్చక ,ఉద్యోగ సంఘ నాయకులు

భద్రాచలం జులై 1(నిజం చెపుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లాజిల్లా:శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం భద్రాచలం. కమిషనర్,ఉత్తర్వులు మేరకు మంగళవారంకార్యాలయం నందు శ్రీయుత కార్యనిర్వహణాధికారి ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఈఓ.రమాదేవి,ఏఈఓలు.భవాని రామకృష్ణ.శ్రావణ్ కుమార్.ఈఈ. రవీంద్రనాథ్.సీసీ శ్రీనివాస్ రెడ్డి. సూపరెండెంట్ కత్తి శ్రీనివాసరావు. అర్చకులు వేద పండితులు. కార్యాలయం సిబ్బంది. పాల్గొన్నారు.



# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ మరియు చార్టర్డ్ అకౌంటెంట్స్ దినోత్సవం

భద్రాచలంజూలై 1 (నిజంచెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:న జాతీయ వైద్యుల మరియు చార్టర్డ్ అకౌంటెంట్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో 141.బి ఎన్.సి.ఆర్ పి ఎఫ్. క్యాంప్, కూనవరం రోడ్ నందు ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 141 బి.ఎన్ సి.ఆర్.పి ఎఫ్.కమాండెంట్ రితేష్ ఠాకూర్, హాజరై, వైద్యులు మరియు ఆర్థిక నిపుణుల సేవలను కొనియాడారు. ఆయన రోటరీ క్లబ్ నిర్వహిస్తున్న ప్రజాసేవ కార్యక్రమాలను అభినందించారు.కార్యక్రమానికి ప్రెసిడెంట్,వి.వరలక్ష్మి,అసిస్టెంట్ గవర్నర్,పి.శ్రీమహాలక్ష్మి , ప్రెసిడెంట్ తక్షణ పూర్వ అధ్యక్షుడు దారా బాలాజీ రావు,ఎలెక్ట్ అజీమ్, ప్రోగ్రాం చైర్మన్ డా. ఎం. రామకృష్ణ, చీఫ్ అడ్వైజర్ పూర్వ అధ్యక్షులు యశోదా రాంబాబు, సెక్రటరీ సీ.ఏ. పి.బాల శ్రీ కృష్ణ మహేంద్ర, కోశాధికారి పి.హరి ప్రసన్న కుమార్,
నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా
వైద్యులు:డా.ఎం.రామకృష్ణ,ని,డా.జగదీష్,ని,డా.సాత్విక,ని,డా.భరాణి,ని,డా.నికిత ని, డా.అజిత్ రెడ్డి,ని,డా.సాయి తేజ రెడ్డి,ని,డా.మౌనికా రెడ్డి,ని, డా. స్పందన,ని, డా. లోకేష్,ని, డా. సంతోష్ ,ని, డా. విజయ్ కిషోర్ రెడ్డి, ని, డా. నజిల్ మొహమ్మద్ ఎన్,ని, డా. షంషాద్,ని మరియు చార్టర్డ్ అకౌంటెంట్స్ సి.ఎ




సౌజన్య ని,సి.ఏ.పి. బాల శ్రీ కృష్ణ మహేంద్ర ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు వీరయ్య,రాజారెడ్డి,రఫీ ,జకరయ్య, ముని కేశవ్,నాగేశ్వరరావు, ప్రభాకర్ గుప్తా,సభ్యులు చలపతి, నరసింహారావు,శంకర్ రెడ్డి, విద్యాసాగర్, వందవాసు శ్రీనివాస్, వి.రాజశేఖర్, విక్టోరియా,ఎల్.వెంకటేశ్వర్లు,పి.రాజేష్,వసంబశివ, బి.స్వరూప్ పాల్గొన్నారు.
కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన సి.ఆర్.పి.ఎఫ్.అధికారులు మరియు సిబ్బందికి రోటరీ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# జులై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**- ఆశా వర్కర్స్ సమ్మె నోటీసు సి.ఐ.టి.యు.**

పాలేరు, జూలై 01 ( నిజం చెపుతాం న్యూస్ )కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడలు వెంటనే రద్దు చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జరుగుతుందని దానిని కార్మిక లోకమంతా స్కీమ్ వర్కర్లందరూ జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు వస పొంగు వీరన్న పిలుపునిచ్చారు. మంగళవారం సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారి డాక్టర్ వసుంధర గారికి సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు అందరూ సమ్మె నోటీసుని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వసపంగు వీరన్న మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆశలందరూ డాక్టర్లతో సమానంగా తమ ప్రాణాలను కూడా లెక్కచేయకుండా కరోనా కష్టకాలంలో ఎంతో సేవ చేశారని అటువంటి కష్టతరమైన పరిస్థితుల్లో కూడా పనిచేసిన ఆశ వర్కర్ల పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని వారిని వెంటనే ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలని కనీస వేతనం 26 వేల రూపాయలవేతన చట్టం అమలు చేయాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడలు వెంటనే రద్దు



చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కావున కార్మికులందరూ 9వ తారీఖున తిరుమలాయపాలెం మండలంలో భారీ ర్యాలీ జరుగుతుందని వారు తెలిపారు. ఆశ వర్కర్లందరూ మరియు స్కీం వర్కర్ లందరూ భాగస్వామ్యం కావాలని తెలియజేశారు
ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు మోటమర్రి నాగేంద్ర, పూరపాటి లతా, నాగలక్ష్మి, సత్యవతి, సరిత, లక్ష్మి, సైదమ్మ, పుష్ప, సుబ్లేడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశ వర్కర్లందరూ పాల్గొన్నారు.

# జాతీయ వైద్యుల దినోత్సవం....

\- డాక్టర్ అంకం అరుణదేవి కి ఘన సన్మానం

ముదిగొండ, జులై 01 ( నిజం చెపుతాం న్యూస్ )ముదిగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల వైద్యాధికారి డాక్టర్ అంకం అరుణదేవి గారిని
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అందరూ కలిసి ఘనంగా సన్మానం చేశారు.
ఈ యొక్క కార్యక్రమం లో సి హెచ్ ఓ. మధుసూదనరావు
పీ.హెచ్.ఎన్. రాణి సూపెరవైజర్స్ లత, పద్మావతి, ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయిన రామారావు
స్టాఫ్ నర్స్ కుమారి
ఫార్మసిస్ట్. సత్యవతి
ఎం.ఎల్.హెచ్.పి ప్రవీణ్, దేవేందర్




ఏఎన్ఎమ్ లు నిలవతి, రత్నకుమారి, కృష్ణమణి, పద్మావతి, వసంత హేమలత,
ఆశా కార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుకి శుభాకాంక్షలు తెలిపిన లింగంపల్లి రమేష్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ మణుగూరు, జూలై 1 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం తెలంగాణ రాష్ట్రానికి భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా రామచంద్ర రావు ఎన్నికైన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా శుభాకాంక్షల సందడి నెలకొంది. పార్టీ కార్యకర్తలతోపాటు నేతలు ఆయనకు తమ అభినందనలు తెలియజేస్తున్నారు.ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి ప్రముఖ బీజేపీ నాయకుడు, జిల్లా కౌన్సిల్ సభ్యుడు లింగంపల్లి రమేష్ రామచంద్ర రావు కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ బలోపేతానికి ఆయన నాయకత్వం ఉపయోగపడుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.తెలంగాణలో బీజేపీని మరింత బలోపేతం చేసే దిశగా రామచంద్ర రావు నాయకత్వం ఎంతో ప్రభావవంతంగా మారుతుందనే ఆశతో, వారికి అభినందనలు తెలియజేస్తున్నాను అని రమేష్ తెలిపారు.లింగంపల్లి రమేష్ ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా, అలాగే నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.



# మత్స్యకారులతో కలిసి “చేపలను బోన్‌లెస్‌గా (ముళ్లు లేకుండా) తయారు చేసే విధానం” పై ప్రత్యక్ష ప్రాక్టికల్

**- కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరు జులై 01 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో స్థానిక ఫిష్ వ్యాపారులు, మత్స్యకారులతో కలిసి “చేపలను బోన్‌లెస్‌గా (ముళ్లు లేకుండా) తయారు చేసే విధానం” పై ప్రత్యక్ష ప్రాక్టికల్ డెమో ఇచ్చారు. ఈ విధంగా చేపలను బోన్‌లెస్‌గా తయారు చేయడం ద్వారా వాటి మార్కెట్ విలువ పెరిగే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ విధానం నేర్చుకోవడం ద్వారా మత్స్యకారులు, ఆదివాసీ సముదాయాలు, చేపలపై ఆధారపడి జీవించే కుటుంబాలు, ఎస్ హెచ్ జి మహిళలు తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. బోన్‌లెస్ చేప ముక్కలను పిల్లలు, పెద్దలు సులభంగా తినగలిగే విధంగా ఉండటంతో మంచి పోషకాహారం అందించే అవకాశం ఉందని వివరించారు. బోన్‌లెస్ చేప ముక్కల ద్వారా చికెన్ టిక్కా లాంటి రక రకాల వంటకాలు, ఐటమ్స్ తయారు చేసి, చేపలకు కొత్త విలువ చేర్చవచ్చని తెలిపారు. తద్వారా చేపలను తినే ప్రజలకు కొత్త రుచులు అందించడం, ఆదాయాన్ని పెంచుకోవడం సాధ్యమవుతుందన్నారు.అలాగే, చేపల తలలు మరియు మిగిలిన భాగాలతో పోషక విలువ గల రుచికరమైన సూప్ తయారు చేసి



జిల్లావాసులకు అందించడం ద్వారా ఆరోగ్యం, ఆదాయం రెండూ సంపాదించుకోవచ్చునని, అలాగే మిగిలిన వ్యర్థాలను ఎరువుగా వాడటం ద్వారా పర్యావరణం పరిరక్షణతో పాటు అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు.ఈ ప్రయత్నం ద్వారా మత్స్యకారులు, ఫిష్ వ్యాపారులు, ఎస్ హెచ్ జి మహిళలు తమ సామర్థ్యాన్ని పెంచుకొని, ఆరోగ్యకరమైన ఆహారం అందించడంతో పాటు ఆదాయ మార్గాలను కూడా విస్తరించుకోవచ్చని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఈ విధానాన్ని ప్రోత్సహించి మరిన్ని కుటుంబాలు లబ్ధిపొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు.

# ఆపరేషన్ ముస్కాన్- ఎక్స్ఐ పోస్టర్‌ను ఆవిష్కరణ

**- బాలకార్మికుల వివరాలు తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వండి**
**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జూలై 01 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ 11వ విడుత కార్యక్రమం జూలై 1 నుండి 31వ తారీఖు వరకు జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో అమలు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.ఈ సందర్భంగా ఈ రోజు ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్ ఐ అధికారులు మరియు సిబ్బందితో కలిసి ఎస్పీ కార్యాలయంలో పోస్టర్ ను ఆవిష్కరించారు.బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రతీ సబ్ డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ మరియు నలుగురు సిబ్బందిని ఒక బృందంగా నియమిచడం జరిగిందని తెలిపారు.పోలీసు శాఖతో పాటు ఇతర శాఖల అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా 05 ప్రత్యేక బృందాలు ఈ నెల రోజులపాటు ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్ ఐ లో భాగంగా బాలకార్మికులను గుర్తించడానికి దాడులు నిర్వహిస్తారని తెలియజేసారు.గత జనవరిలో జరిగిన ఆపరేషన్ స్మైల్ లో 40 మంది పిల్లలను గుర్తించి రాష్ట్రంలోనే జిల్లా ఐదో స్థానంలో నిలిచిందని తెలిపారు.ఎక్కడైనా బాలకార్మికులను గుర్తిస్తే వెంటనే 1098 లేదా డయల్ 100 లేదా స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఈ ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్ ఐ నకు జిల్లా నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్-ఎక్సె ఐ బృందాలలో నియమింపబడిన పోలీస్ అధికారులు,సిబ్బంది మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్,ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,హెల్త్ డిపార్ట్మెంట్ మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో స్థానిక పి .ఆర్ ఫంక్షన్ హాలులో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.జిల్లాలో పలు హాట్ స్పాట్స్ ను గుర్తించి



అక్కడ ప్రత్యేకంగా నిఘా ఉంచాలని ఈ సందర్భంగా డిఎస్పీ రెహమాన్ ముస్కాన్ అధికారులకు సూచించారు.గతంలో ఆపరేషన్ ముస్కాన్ ద్వారా రెస్క్యూ చేసిన పిల్లల యొక్క ప్రస్తుతం పరిస్థితి గురించి తెలుసుకోవాలని అన్నారు.బడికి వెళ్లకుండా చదువు మానేసి పనులు చేస్తున్న పిల్లలను గుర్తించి వారిని మరలా స్కూల్లో చేర్పించి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని తెలిపారు.కిరాణషాపులలో,మెకానిక్ షాపులలో,హోటళ్లలో,ఇటుక బట్టీలలో,పౌల్ట్రీ ఫామ్ లలో,రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు మరియు ఇతర ప్రదేశాలలో తప్పిపోయిన,వదిలివేయబడిన పిల్లలు బాలకార్మికులుగా పని చేస్తున్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం,లేదా వారిని సంరక్షణా గృహాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు.చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన మరియు వెట్టి చాకిరీ చేయిస్తున్నట్లు దృష్టికి వస్తే వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారి స్వర్ణలత లెనీనా,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,డీసిపీఓ హరి కుమారి,అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షర్ఫుద్దీన్,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు,చైల్డ్ హెల్ప్ లైన్ కో-ఆర్డినేటర్ సందీప్ మరియు ఎస్సైలు రమాదేవి,విజయ కుమారి, ఏసోబు,సూర్యం మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన చిలకమర్రి రైతులు, గ్రామస్తులు

**- ఎమ్మెల్యే శంకర్, మీడియా, రెవిన్యూ యంత్రాంగం చొరవతో న్యాయం జరిగిందని వెల్లడి**

షాద్ నగర్ జూలై 1 (నిజం చెపుతాం)బీ నిరుపేద రైతులను మోసం చేస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ “వీర్లపల్లి శంకర్” హెచ్చరిక జారీ చేశారు. మంగళవారం షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఫరూక్ నగర్ మండలం చిలకమర్రి గ్రామానికి చెందిన కొత్తపల్లి నరసింహారెడ్డి, వినోద రైతులు కలుసుకున్నారు. మోసపూరిత పద్ధతిలో తమ పేరిట ఉన్న భూములను గ్రామానికి చెందిన మధుసూదన్ రెడ్డి అతని తండ్రి సుభాన్ రెడ్డి మరికొందరు అక్రమ పద్ధతులతో పట్టా మార్పిడి చేయించడం తదితర వ్యవహారాల్లో మీడియా కథనాలపై స్పందించిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, స్థానిక ఆర్డిఓ ఎన్ఆర్ సరిత, ఫరూక్ నగర్ తహసిల్దార్ పార్థసారథి తదితరులు బాధితులకు సహకారం అందించే విధంగా పట్టా మార్పిడి విషయంలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తో మాట్లాడి మోసానికి గురైన కొత్తపల్లి వినోద కొత్తపల్లి నరసింహారెడ్డి భూమిని తిరిగి వారికి వచ్చే విధంగా అధికారులు శ్రీకారం చుట్టడంతో సదరు రైతులు ఎమ్మెల్యేను కలుసుకొని కృతజ్ఞతలు తెలిపారు. వ్యవహారాలు కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్న



సమయంలో జిల్లా కలెక్టర్ స్పందించి ఎమ్మెల్యే శంకర్ చర్చలు సఫలీకృతమై పేద రైతుల భూమి ఇతరులకు రిజిస్ట్రేషన్ అయిన క్రమంలో దానిని రద్దు చేయడం పట్ల చిలకమర్రి గ్రామ రైతు కాంగ్రెస్ నాయకుడు రవీందర్ రెడ్డి తదితరులు గ్రామస్తుల తరపున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు చేసిన మేలు జీవితంలో వారు మర్చిపోలేని పేర్కొన్నారు. ఎమ్మెల్యే శంకర్ ఆప్యాయతగా సదరు రైతులను పలకరించి ధైర్యం చెప్పారు. ఎవరికి ఏ అన్యాయం జరగనివ్వనని ఎమ్మెల్యే ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నిరుపేద రైతాంగాన్ని మోసం చేస్తే సహించానని ఈ విషయంలో మోసానికి పాల్పడ్డ ఎంతటి వారైనా కఠినంగా చర్యలు ఎదుర్కొక తప్పదని పేర్కొన్నారు. చట్టం తన పని చేసుకోపోతుందని ఎవరిని ఉపేక్షించమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు..

# చెన్నారెడ్డి నగర్ లో పర్యటించిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్

అంబర్పేట్: జులై 01( నిజం చెబుతాం ) ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక ప్రజలతో కలిసి నూతనంగా నిర్మించనున్న రహదారి పనులను పరిశీలించారు కార్పొరేటర్ మాట్లాడుతూ త్వరలోనే బోనాల పండుగ ఉన్నది కావున రహదారి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని పనుల్లో నాణ్యత



ప్రమాణాలు పాటించాలని స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సంబంధిత సిబ్బందికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ,నాయకులు సంతోష్ చారి,స్థానిక బస్తి ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# వైద్యుల సేవలు వెలకట్టలేనివి.. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.

శేరిలింగంపల్లి, జులై 01 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మదర్ సేవ సమితి ట్రస్ట్ చైర్మెన్ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి డివిజన్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సి) లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని వైద్యులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రాణాలను కాపాడే ప్రత్యక్ష దైవాలు డాక్టర్లు అని కొనియాడారు. కరోనా కాలంలో వైద్యుల సేవలు త్యాగపూరితమైనవని గుర్తు చేశారు. ప్రజారోగ్యం కోసం తమ కృషి మరింతగా కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాకేష్, డాక్టర్ ఉమాదీపిక, డాక్టర్ జోష్ణ, మదర్ సేవ సమితి ట్రస్ట్



చైర్మెన్ బద్దం కొండల్ రెడ్డి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, కొండల్ రెడ్డి, సుభాష్, మహేష్ చారీ, తుకారాం, పెంటయ్య, గౌతమ్, కృష్ణ, షైబాజ్, ముంతాజ్ బేగం, మరియు ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఇన్చార్జ్ మంత్రిని కలిసిన సామ రూపేష్ రెడ్డి

### - స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి

జులై 01,(నిజం చెపుతాం న్యూస్ టుడే) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావును ఆదిలాబాద్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ఇంచార్జ్ మంత్రిని కలిసిన యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ కోసం కష్టకాలంలోను వెన్నంటే ఉండి జెండా మోసి కష్టపడి పనిచేసిన వారికి టిక్కెట్లు ఇవ్వాలని కోరారు.క్షేత్రస్థాయిలో పార్టీ కోసం కష్టపడి పనిచేస్తూ ప్రజలకు తాము అధికారంలో లేకపోయినా తమకు అండగా ఉంటామని భరోసా ఇచ్చి వారి సమస్యల పరిష్కారం కోసం ఎంతగానో కృషి చేయడం జరిగిందని తెలిపారు.అటువంటి వారికి రిజర్వేషన్ల



ఆధారంగా అవకాశం కల్పించి వారి గెలుపుకు సహకరించాలని కోరారు.జిల్లా ఇన్చార్జి మంత్రిని కలిసిన వారిలో మాజీ సర్పంచ్ విట్టల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు విపిన్ టాక్రే,చవాన్ స్వప్నల్ తదితరులు ఉన్నారు.

# జనప్రియ అపార్ట్మెంట్లో జనరల్ సెక్రెటరీగా స్థానం దక్కించుకున్న కిరణ్

శేరిలింగంపల్లి, జులై 01 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - నాకు అప్పగించిన బాధ్యత పూర్తిగా నిర్వహిస్తాను.. వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించండి. జనరల్ సెక్రెటరీ జి.కిరణ్. హైదరాబాదులోని శేర్లింగంపల్లి జై గణేశ భక్త సమితి జనరల్ సెక్రటరీ గా మియాపూర్ అంబేద్కర్ నగర్ జనప్రియా నగర్ కు చెందిన గొర్రెల కిరణ్ ని జనరల్ సెక్రెటరీగా నియమించటం జరిగిందిఈ మేరకు సమితి జాతీయ అధ్యక్షులు జైన్ కుమార్ నియామక పత్రం అందచేశారు. శేర్లింగంపల్లి జనరల్ సెక్రటరీ జి కిరణ్ మాట్లాడుతూ మన పర్యావరణాన్ని



రక్షించుకోవాలంటే ప్రజలందరు మట్టి వినాయకుణ్ణి మాత్రమే పెట్టాలని విగ్రహాలు కెమికల్ తో మిక్స్ చేయకుండా స్వచ్ఛమైన మట్టితో చేసేలా ప్రణాళిక రూపొందించుకోవాలని వాతావరణ కాలుష్యాన్ని అరికట్టేందుకు ఇటువంటి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు, అందరూ 2025 సంవత్సరంలో వినాయక చవితి ఘనంగా నిర్వహించాలని దీనికి అపార్ట్మెంట్లోని ప్రతి ఒక్కరు సహకరించాలని ఈ సందర్భంగా మాట్లాడారు. తనకు జనరల్ సెక్రెటరీగా బాధ్యతలు అప్పగించిన జైన్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..

# జూలై 7న గ్రామ గ్రామాన మాదిగ జాతి ఆత్మగౌరవ దండోరా జెండాను ఎగరేయండి..

### - అరెల్లి మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు..

ఇచ్చోడ జులై 01,(నిజం చెపుతాం న్యూస్ టుడే) బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ఆరెల్లి మల్లేష్ మాదిగ మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి జులై 07 తేదీన 31 సంవత్సరాలు గడుస్తున్నాయి,, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ నేతృత్వంలో 1994 జులై 7న మాదిగల హక్కుల కోసం ఉద్భవించిన దండోరా ఉద్యమం, ఎస్సీ ల వర్గీకరణ సమాజం అందించిన సంఘీభావం మద్దతుతో విజయాన్ని సాధించడం జరిగింది తెలిపారు.. కులం కోసం ఏర్పడ్డ సంఘమైనప్పటికీ సమాజం పట్ల బాధ్యతతో మానవీయకోణంతో ప్రభుత్వాలతో విరోచితమైన పోరాటాన్ని కొనసాగించి, ఆరోగ్యశ్రీ , వృద్ధులు వికలాంగులు వితంతువులు, పెన్షన్ల పెంపుతో పాటు, 6 కిలోల బియ్యం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ను యధావిధిగా కాపాడు కోసం, మహిళల రక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 33 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటుకై, ఇలా చెప్పుకుంటూ పోతే సమాజం పట్ల అన్ని వర్గాల పక్షాన బాధ్యతతో అనేకమైనటువంటి మానవీయ కోణంతో ఉద్యమాలు చేసిన ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి దక్కింది, కావున అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులు శ్రేణులు అన్ని మండలాల ఇన్చార్జీలు గ్రామ గ్రామాన మండలలో జిల్లా కేంద్రంతో సహ జూలై 7న ప్రతి



మాదిగ వాడల్లో పండగ వాతావరణాన్ని తలపించే విధంగా ఆవిర్భావ ఏర్పాట్లు ఘనంగా చేసుకోవాల్సిందిగా పిలుపునిస్తూ, అదేవిధంగా మనకు అండగా నిలిచిన అన్ని వర్గాల కులాల పెద్దలకు, మరియు ప్రతినిధులకు సన్మానం చెయ్యాలని పిలుపునిస్తూ, 30 ఏళ్ల పోరాటంలో సమాజానికి అందించిన ఫలితాలను వివరించాలని ప్రతి ఒక్కరికి గుర్తు తెలియజేస్తున్నాం .ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గోధుమలే అనిల్ మాదిగ, అధికార ప్రతినిధి, లింగంపల్లి సాయి మాదిగ, ప్రచార కార్యదర్శి, లింగంపల్లి భూమన్న మాదిగ, రాజు మాదిగ, ఎర్ర గంగయ్య మాదిగ,దేవునూరీ రాకేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు..

# మంచి కార్యకర్త మరణం బాధకరం..

### - మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

కేశంపేట జూలై 01(నిజం చెపుతాం) కేశంపేట మండలం వేములనర్వ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సరికొండ యాదయ్య మరణం చాలా బాధాకరమని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ విచారం వ్యక్తం చేశారు. గతంలో వేమల నర్వ బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షునిగా పార్టీకి ఎనలేని సేవలు అందించారు. ఊరిలో అందరితో ఆప్యాయంగా ఉండేవాడు. ఎంతమంది ఎన్ని విధాలుగా ప్రలోభాలు పెట్టిన తలవంచని నిక్కాస్ అయినా బలమైన టిఆర్ఎస్ కార్యకర్త, ఇలాంటి మంచి కార్యకర్తని కోల్పోవడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. కన్నీటి వీడ్కోలు తో అంతిమయాత్రలో పాల్గొన్న అంజయ్య యాదవ్ వారి కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుంది అని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చాడు..యాదయ్య అంత్యక్రియలలో పాల్గొని నివాళులు అర్పించారు. బీఆర్ఎస్ పార్టీ మంచి నిబద్ధత గల కార్యకర్తని కోల్పోయిందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీ




మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, యాచవరం జగత్ రెడ్డి, వైస్ ఎంపీపీ అనురాధ పార్వత్ రెడ్డి, చిన్న నరసింహ్మా, కటిక యాదయ్య. మాజీ సర్పంచ్ చిర్ర చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ పొరండ్ల చంద్రయ్య, చిర్ర రాజు, కటిక రమేష్, చాకలి యాదయ్య, దన్నే మల్లేష్, చింతల రామచంద్ర, దయ్యాల నరసింహులు, గ్రామస్తులు మంచి మనిషి అంతిమయాత్రలో కుల మతాలకతీతంగా అందరూ పాల్గొన్నారు

# పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో 72 గంటలు కళాశాలల బంద్ విజయవంతం చేయండి

### - పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు సింగారి వెంకటేష్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 01 (నిజం చెపుతాం)లిపెండింగ్ లో ఉన్న 7200 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి పి.డి.ఎస్.యు సింగరి వెంకటేష్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ భవన పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని జూలై 2 3 4 తేదీలలో డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కళాశాల బంద్ పిలుపును విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు సింగరి వెంకటేష్ మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 7200 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఫీజు రియంబర్స్మెంట్ రాక పేద విద్యార్థులు విద్యకు దూరమైతున్నారని అంతేగాక డిగ్రీ, పీజీ చదువుకున్న విద్యార్థులు పై తరగతికి వెళ్లాలంటే ఇటు ప్రభుత్వ యజమాన్యం అటు ప్రైవేటు యజమాన్యం విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఫీజు మొత్తం కట్టించుకుని ఇస్తున్నారని ఇందువల్ల ఫీజు కట్టలేని పేద విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని రాను రాను ప్రభుత్వాలు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని




ఎత్తివేయాలని చూస్తున్నాయని అందులోని భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం అటు కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను ప్రభుత్వ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించే విధంగా పాలన కొనసాగిస్తుందని నీరు పేద విద్యార్థులకు విద్యను దూరం చేయాలని లక్ష్యంతో పాలకవర్గాలు ఈరోజు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడం లేదని తక్షణమే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉదృతం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు రాజ్, నవీన్, శివ, వెంకటేష్,తదితరులు పాల్గొనడం జరిగింది.

# విద్య రంగ సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం

ఎట ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 01(నిజం చెపుతాం)అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ నిర్మల్ జిల్లా సమితి అధ్వర్యంలో నిర్మల్ పట్టణం లోని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయం లో జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం హాజరై మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల ప్రారంభమై నేటికీ 20 రోజులు అవుతున్న విద్యార్థులకు స్కూల్ డ్రెస్సులు అదేవిధంగా అవసరమైనటువంటి మౌలిక సదుపాయాలు మరియు ఖాళీగా ఉన్నట్లు టీచింగ్ పోస్టులు భర్తీ చేయడంలో విఫలం అయిందని దాంతో పాటు వర్షాకాలం విద్యార్థులకు స్థితుల వ్యవస్థలో ఉన్న భవనాలు ఉండటం వలన వర్షాకాలంలో వర్షాలు పడి పెచ్చులు ఊడి భవనాలు కారుతూ విద్యార్థులకు అనేక ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా వేయవరించడం సరికాదని అయిన అన్నారు. వెంటనే విద్యార్థులకు అవసరమైనటువంటి మౌలిక సౌకర్యాలు




దాంతోపాటు టీచింగ్, నాన్ టీచింగ్ ఖాళీగా ఉన్నటువంటి పోస్టులను భర్తీ చేయాలని. అద్దె భవనాలు నడుస్తున్న గురుకుల పాఠశాలలో సొంత భావన నిర్మించాలని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నిర్మల్ జిల్లా కన్వీనర్ కైలాష్, జెశ్వంత్, కిరణ్,రాజేందర్, శ్రావణ్, పాల్గొన్నారు.

# సిపిఐ మహాసభ ఇచ్చోడ మండల కమిటీ విజయవంతం






కేంద్రంలో సిపిఐ మండల నాలుగవ మాసభ నిర్వహించడం జరిగింది .ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రావడం జరిగింది .అందులో భాగంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ ఇచ్చోడ మండలంలో సమస్యలపై పోరాటాలు చేయాలని సిపిఐ ఇచ్చోడ మండల నాయకులకు కార్యకర్తలకు అందరికీ వివరించడం జరిగింది . ఇందులో భాగంగా ఇచ్చోడ సిపిఐ మండల నాలుగవ మహాసభ నిర్వహించడం జరిగింది.ఇచ్చోడ మండల సిపిఐ నూతన కమిటీ లను ఎన్నుకోవడం జరిగింది. 11 మంది కార్యవర్గ సభ్యులు కౌన్సిలర్ సభ్యులు ఆరుగురు ఎన్నుకోవడం జరిగింది. ఇచ్చోడ మండల లో నూతనంగా సిపిఐ కార్యదర్శిగా కల్లేపల్లి గంగయ్యను ఎన్నుకోవడం జరిగింది. ఇచ్చోడ సిపిఐ మండల నూతన సహాయ కార్యదర్శిగా. దుబ్బాక అశోక్ ,కార్యవర్గ సభ్యులనిగా బోదాసు రవి. మేడపట్ల రాజేందర్. అన్నల లక్ష్మణ్ , ఈ కార్యక్రమంలో రాజేందర్ ,విలాస్, రాజ్ కుమార్, రాజు పాండురంగ దుబ్బాక లక్ష్మన్న, ఎ .లక్ష్మణ్. శివకుమార్, అశోక్ సిహెచ్ సుభాష్ ,రాజ్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు కనిపించే దేవుళ్ళు...

### - వైద్యాన్ని వృత్తిగా కాకుండా బాధ్యతగా తీసుకుంటూ డాక్టర్స

తలమడుగు జులై 01( నిజం చెపుతాం ప్రతినిధి ): వైద్యులు మనకు కనిపించే దేవుళ్ళు అని వారిని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అన్నారు వక్తలు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మంగళవారం జాతీయ డాక్టర్స్ డే ను సెలెబ్రేషన్స్ చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కన్ను తెరిస్తే జననం కన్నుమూస్తే మరణం జీవితం రెప్పపాటే అయినా మనిషి ఆయుష్షు వందేండ్లు పుట్టక మొదలు చనిపోయేవరకు మనిషి ఎదుర్కొనే మానసిక శారీరక ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు ప్రాణాలను కాపాడేది వైద్యం అందుకే వైద్యం చేసేవారిని సాక్షాత్తు నారాయణుడితో పోలుస్తారు డాక్టర్స్ ను ప్రాణదాతగా గౌరవిస్తారు వైద్యవృత్తి ఎంతో గౌరవప్రదమైనది ప్రతి ఉద్యోగికీ ఉద్యోగ విరమణ ఉంటుంది కానీ వైద్యుడికి మాత్రం ఉండదు తాను చనిపోయే వరకు వైద్యం అందిస్తూనే ఉంటారు పేదలకు సేవచేయాలనే భావంతో వైద్యవృత్తిని దవాఖానకు వచ్చే రోగుల కోసం అవసరమయ్యే వసతులు వైద్యసేవలపై ప్రత్యేక దృష్టి సారిస్తు రాత్రి పగలు తేడా లేకుండా రోగులని కాపాడే వారే డాక్టర్స్ అని అన్నారు డాక్టర్ డే సందర్భంగా డాక్టర్ హరీష్ డాక్టర్ శ్రీకాంత్ లను శాలువా తో సన్మానించారు ఈ కార్యక్రమం లోహెచ్ఈవో చిన్నాన్న పిహెచ్ఎన్ నిర్మల కుమారి సూపెర్వైజర్ లీల ఫార్మా ఆఫీసర్ శైలజ స్టాఫ్ నర్స్ అనిత ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్ నర్సులు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# జి ఓ నెం.49 ను వెంటనే రద్దు చేయాలి



**- ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావ్ మొకాశి డిమాండ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 01 (నిజం చెపుతాం)ఆదివాసీల ఉనికి, మనుగడ, అస్తిత్వంను కొల్లగొట్టే టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ ప్రాజెక్ట్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జి ఓ నెం.49 ను వెంటనే రద్దు చేయాలని, రద్దు చేస్తున్నట్లు మరొక జి ఓ ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జారీ చేయాలని ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి డిమాండ్ చేశారు. ఈ రోజు గుడిహత్నూర్ మండల కేంద్రంలో గల ఆదివాసి విజ్ఞాన కేంద్రం వద్ద ఆదివాసి సేన గుడిహత్నూర్ మండల అధ్యక్షులు సేడ్మకి భీం రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం టైగర్ కన్జర్వేషన్ పేరుతో అటవీ సంపదను కార్పోరేట్ కంపెనీలు, పెట్టుబడి దారులకు కట్టబెట్టే కుట్ర చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే మణిపూర్, ఛత్తీస్ ఘడ్ తదితర రాష్ట్రాల్లో ఆదివాసుల హక్కులను తుంగలో తొక్కి అటవీ ప్రాంతాలను కార్పొరేట్ బడా బాబులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు దానికి మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి జి ఓ ను జారీ చేయడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తపరిచినారు. ఆదివాసుల జీవితాలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటమాడుతున్నాయని, వారి జీవితాలను పూర్తిగా చిద్రం చేయటానికి పూనుకున్నాయని ఆయన ధ్వజమెత్తారు.ఒక పక్క అధికారులు, మంత్రులు గిరిజనులకు ఎలాంటి నష్టం లేదని చెబుతూనే మరో పక్క ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులను అడ్డుకోవటం, రాజ్యాంగ పరమైన చట్టాలను, హక్కులను ఏ మాత్రం గౌరవించకుండా, అమలుపరచకుండా ముందుకెళ్లడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ప్రతిపాదిత టైగర్ కన్జర్వేషన్ ను వెంటనే ఉపసంహరించుకొని ఆదివాసుల అభివృద్ధికి కావలసిన చర్యలు చేపట్టాలని లేని ఎడల పెద్ద ఎత్తున ఉద్యమాన్ని మొదలు పెట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఆదివాసి సేన ఆధ్వర్యంలో జి ఓ నెం.49 రద్దు కొరకు త్వరలో ఉద్యమ కార్యాచరణ ప్రకటించటం జరుగుతుందని ఆయన తెలిపినారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఆదివాసి సేన నాయకులు వెడ్మ చంపత్ రావు, కోట్నహ్కా కేశవ్, కోట్నహ్కా గణేష్, ఆత్రం రవి, పోయాం సురేందర్, తేకం రాజ్ కుమార్, మడావి నాగోరావు, పెందోర్ జుగదిరావు, మడావి చందు, ఆత్రం భీంరావు, మడావి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు నోట్ బుక్స్, పలకలు,పెన్నులు పంపిణీ



**- సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ సేవా సమితి ఆధ్వర్యంలో పంపిణీ**
**- మహాలక్ష్మి వీధి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పేద విద్యార్థులకు పంపిణి**


వేములవాడ,జులై 1,(నిజం చేపుతాం) వేములవాడ పట్టణం మహాలక్ష్మి వీధి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ సేవా సమితి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోట్ బుక్స్, పలకలు, పెన్నులు మరియు పెన్సిల్స్ ట్రస్ట్ సభ్యులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కోయల్కార్ సుజాత %-% మస్తాన్, ఎద్దండి సరళ %-% రాజు , బోడిగే రజనీ %-% రాజు,తోట రాజు, కొండ శేఖర్,,వేముల సతీష్ ,భూతల సాయి మరియు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు జయ శ్రీ, ఉపాధ్యాయుడు(కిషన్),అంగన్వాడి టీచర్ సరళ, ఇతరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ ఉద్యోగుల పదవీవిరమణ



వేములవాడ,జూలై 1,(నిజం చెపుతాం)శ్రీ రాజ రాజేశ్వర దేవస్థానం లో సుదీర్ఘ కాలంగా విధులు నిర్వహిస్తున్న తాంద్ర రాజయ్య- మణెమ్మ (స్కావెంజర్),పిట్టల భద్రమ్మ,(స్కావెంజర్)కుమ్మరి భూదమ్మ (స్కావెంజర్)లు సోమవారం రోజున పదవీవిరమణ గావించిన సందర్భంగా ఓపెన్ స్లాబ్ లో ఉద్యోగుల సంఘం నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో అధ్యక్షుడు కూరగాయల శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శి పురాణం వంశీలతో పాటుగా పలువురు ఉద్యోగులు శాలవాలు కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏ ఈఓలు శ్రవణ్ కుమార్,అశోక్ ,ప్రధాన అర్చకులు చంద్ర గిరి శరత్,కట్కూరు వెంకటయ్య,ఏఈ రాంకిషన్ రావు, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ ఉషఊన్నారు.

# దేవాలయాల నిర్మాణానికి నిధుల మంజూరు




**- ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 01(నిజం చెపుతాం) ముధోల్ నియోజకవర్గంలోని పలు దేవాలయాల నిర్మాణానికి సిజిఎఫ్ నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలియజేశారు. పల్సి గ్రామంలోని దత్తాత్రి టెంపుల్ కి 12 లక్షలు, కుంటాల మండలంలోని ఓల శివాలయ నిర్మాణానికి 7 లక్షల రూపాయలు, కుంటాల మండల కేంద్రంలోని గజ్జలమ్మ 15 లక్షల రూపాయల నిధులు, తానూర్ మండలంలోని బేల్ తరోడా హనుమాన్ మందిర్ కు ఫేజ్ వన్ లో 15 లక్షల రూపాయలు, కుంసర గ్రామంలో శివాలయ నిర్మాణానికి ఫే జ్ వన్ లో 25 లక్షలు రూపాయల నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. మొత్తం 84 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని చెప్పారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు, ధన్యవాదాలు తెలియజేశారు .

# ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి



**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- చింతల్ ఠాణా ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రం తనిఖీ**

వేములవాడ,జులై 1,(నిజం చెపుతాం)వేములవాడ మండలం చింతల్ ఠాణా ఆర్ ఎండు ఆర్ కాలనీలోని ప్రాథమికోన్నత పాఠశాలలో కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా తరగతి గదులను, అలాగే ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న తీరును పరిశీలించారు. పాఠశాల భవనం అంతస్థు పైన కిచెన్ షెడ్ నిర్మించాలని, వెంటనే పనులు ప్రారంభించి, సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులతో నిత్యం చదవడం, రాయడంపై ప్రత్యేక దృష్టి సారించి, నిత్యం అభ్యసన చేయించాలని కలెక్టర్ సూచించారు.డెస్క్ లు తక్కువగా ఉండడంతో, వేరే పాఠశాల నుండి తెప్పించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.అంగన్వాడీ కేంద్రం అకస్మిక తనిఖీచింతల్ ఠాణా ఆర్ అండ్ ఆర్ కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఎంత మంది చిన్నారులు ఉన్నారు? ఈరోజు ఎంత మంది వచ్చారు అనే వివరాలను ఆరా తీశారు. అర్హులైన పిల్లలందరికీ బాలామృతం, కోడిగుడ్లు అందరికీ అందించాలని నిర్వాహకులకు సూచించారు. చిన్నారుల ఎత్తు, బరువును కొలిచి పరిశీలించారు. చిన్నారుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్, రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేదించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్కౌట్ డిస్ట్రిక్ ఆర్గనైజింగ్ కమిషనర్‌గా కత్తెరపాక రాజేష్



**- ఉత్తర్వులు జారీ చేసిన ఎస్ జి ఓ కమిషనర్ ఆఫ్ ఇండియా**

జన్నారం , జులై 01 , (నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కామన్ పల్లి గ్రామానికి చెందిన కత్తెరపాక రాజేష్ ను మంచిర్యాల జిల్లా స్కౌట్ డిస్ట్రిక్ ఆర్గనైజింగ్ కమిషనర్ గా నియమిస్తూ మంగళవారం నేషనల్ కమిషనర్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ వారు ఉత్తర్వులు జారీ చేశారు ఇట్టి విషయాన్ని తెలంగాణ స్టేట్ స్కౌట్ ఆర్గనైజింగ్ కమీషనర్ అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు జిల్లా వాసిని ఎస్ జి ఓ కమిషనర్ గా నియమించబడినందుకు కత్తెరపాక రాజేష్ కు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# నాంపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో జిల్లా ఎస్పీ ప్రత్యేక పూజలు



వేములవాడ,జులై 01,(నిజం చెబుతాం)జిల్లాలో ప్రసిద్ధి చెందిన నాంపెల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, వేములవాడలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి అనుబంధంగా భావించబడుతుంది. ఈ పుణ్యక్షేత్రాన్ని సందర్శించేందుకు ప్రతి రోజు వేలాదిమంది భక్తులు వస్తుంటారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీతో పాటు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు, ఆలయ ప్రధాన పూజారి ఎస్పీకి ఘన స్వాగతం పలికి స్వామి వారి ఆశీర్వచనం కల్పించారు. పూజా కార్యక్రమం అనంతరం స్వామివారి ఆశీస్సులు తీసుకుని, జిల్లా శాంతి భద్రతల కొరకు ప్రత్యేకంగా ప్రార్థించారు.

# ప్రతీ గ్రామంలో ఎమ్మార్పీఎస్ గద్దెలు కట్టి జెండా ఆవిష్కరణ చేయాలి



**- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు**
**- కొండుకూరి ప్రభుదాస్ మాదిగ**

జన్నారం , జులై 01 , (నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని ప్రతీ గ్రామంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 7వ తేదీన ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గద్దెలు కట్టి ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండుకూరి ప్రభుదాస్ మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు.

# సిసి రోడ్ నిర్మాణపు పనులను ప్రారంభించిన ముడా చైర్మన్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 01 (నిజం చెపుతాం) మహబూబ్ నగర్ పట్టణం లోని పాత పాలమూరు 23 వ వార్డులోని శివ శక్తి నగర్ లో ముడా చైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొని సిసి రోడ్ నిర్మాణపు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ను ధ్వంసం చేశారని ఆయన ఆరోపించారు.ఈ కార్యక్రమంలో టి పిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ నాయకులు ఎల్లంగారి భరత్ కుమార్, ఫహీం, పాతూరి కుమార్, కుర్వ నరేష్, ముఖ్రం,రవి, షకీల్, ముజీబ్, హాధీ, అనిత తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్.మోడల బాలకృష్ణ [దేవరకద్ర బాలన్న]"కి డాక్టరేట్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 01 (నిజం చెపుతాం) మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గానికి చెందిన "మోడల బాలకృష్ణ (దేవరకద్ర బాలన్న)" కి లభించిన డాక్టరేట్ గౌరవం దేవరకద్ర నియోజకవర్గంలోని ప్రజలకు విద్య, వైద్యం, ఆరోగ్యం, గ్రామాల్లోని రోడ్ల మరమ్మత్తులు, వీధి విద్యుత్ దీపాలు, త్రాగునీరు లాంటి సమస్యలు తీరుస్తూ, చదువుకొని ఉపాధి లేని యువకులకు జాబ్ మేళాలు ఏర్పాటు చేసి ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పించడం, ప్రమాదంలో గాయపడి ఆసుపత్రి పాలైన ఎంతోమందికి ఆస్పత్రి ఖర్చులకు ఆర్థిక సహాయలు చేస్తూ నియోజకవర్గ ప్రజలకు ఆపద్బాంధవుడిల ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, నిరుపేద పేదింటి అమ్మాయిల పెళ్లిళ్లకు పుస్తె మెట్టెలు ఆర్థిక సాయం చేస్తూ, నియోజకవర్గ ప్రజలకు నిరంతరం ప్రజాసేవకు తన జీవితాన్ని అంకితం చేసిన సమాజ సేవకుడికి గుర్తింపుగా "గ్లోబల్ హ్యూమన్ పీస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ" తరపున డాక్టర్ పట్టా లభించడం ఎంతో సంతోషాన్ని అదేవిధంగా నాపై మరింత బాధ్యతని పెంచిందని "దేవరకద్ర బాలన్న" పేర్కొన్నారు రానున్న రోజుల్లో నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తానని తెలియజేశారు. తమిళనాడు రాష్ట్రంలోనీ, చెన్నై సిటీలో మైల్పూర్ లో గల "భారతీయ విద్య భవన్" లో నిర్వహించిన జాతీయ డాక్టరేట్ అవార్డ్స్ కార్యక్రమంలో పట్టా ఇవ్వడం జరిగింది. అనంతరం "గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ" వైస్ ఛాన్సర్ "డాక్టర్.వెంకటేష్" మాట్లాడుతూ సామాజిక సేవను లక్ష్యంగా చేసుకొని తన సొంత డబ్బును వెచించి చేసినటువంటి సేవ కార్యక్రమాలు అభివృద్ధి పనులను అభినందిస్తూ దేవరకద్ర బాలన్న గారికి తమ సేవా పయనానికి గౌరవం లభించే అద్భుతమైన ఘట్టానికి చేరుకున్నారన్నారు మరింత పెద్ద ఎత్తున సేవలు అందించాలంటూ అభినందనలు తెలియజేశారు డాక్టర్ దేవరకద్ర బాలన్న డాక్టర్ అవార్డు లభించడం పట్ల పలువురు ఆత్మీయులు అభిమానులు నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ బృందం, ఫార్మర్ జడ్జ్, జ్యూడిషల్ జడ్జ్, ఫారెన్ డెలిగేట్స్, రిటైర్డ్ కలెక్టర్, రిటైర్డ్ ఎస్పి, నేషనల్ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ మెంబర్, నేషనల్ హ్యూమన్ రైట్స్ మెంబర్, నేషనల్ కన్జ్యూమర్ రైట్స్ మెంబర్ తదితరులు పాల్గొన్నారు.



# వనపర్తి జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**
**- ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగసభలు నిషేధం**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 01 (నిజం చెపుతాం)శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు “30 పోలీస్ ఆక్ట్” 1861 అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల, 01-07-2025 నుండి 31-07-2025 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు,సమావేశాలు,ఊరేగింపులు, ధర్నాలు,ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, రాజకీయ నాయకుల, కుల మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు.నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పీ కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 01 (నిజం చెపుతాం)జిల్లా కేంద్రంలోని గాంధీనగర్లో ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన లబ్ధిదారులు అంజి, వెంకటమ్మ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించగా కలెక్టర్ కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇంటి నిర్మాణంలో ఏమైనా సందేహాలు ఉంటే మోడల్ ఇందిరమ్మ గృహాన్ని సందర్శించి నివృత్తి చేసుకోవాలని సూచించారు.జి సి డి వో శుభలక్ష్మి, హౌసింగ్ డిఈ విఠోబా, తహసిల్దార్ రమేష్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 01 (నిజం చెపుతాం)మంగళవారం జిల్లా కేంద్రంలోని మర్రికుంట లో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలోని వంటశాలను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం మాత్రమే వడ్డించాలని సూచించారు. విద్యార్థులకు ఆహారాన్ని వడ్డించే ముందు సూపర్వైజర్లు తినే రుచి చూడాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అనంతరం స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. నాణ్యమైన బియ్యం సరఫరా చేయకపోతే స్టాక్ ను అనుమతించవద్దని చెప్పారు.అదేవిధంగా, పాఠశాలకు సంబంధించి గతేడాది పదో తరగతి, ఇంటర్ విద్యార్థుల ఫలితాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించే విధంగా వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు.ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులు బట్టి విధానంలో కాకుండా ఫార్ములాలను అనుసరించి పాఠ్యాంశాలను నేర్చుకోవాలని సూచించారు. అలా చేయడం ద్వారానే గణితంలో మెరుగైన మార్కులను సాధించగలమని చెప్పారు.ఈ సందర్భంగా కలెక్టర్ గణిత శాస్త్రానికి సంబంధించి కొన్ని ప్రశ్నలను అడిగి విద్యార్థుల ద్వారా సమాధానాలను రాబట్టారు.పాఠశాలలో నాణ్యమైన భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులను ప్రశ్నించిన కలెక్టర్, స్టాక్ వచ్చినప్పుడు విద్యార్థులు కూడా చెక్ చేయాలని సూచించారు. హరిజనవాడ ప్రభుత్వ పాఠశాల సందర్శన, జిల్లా కేంద్రంలోని హరిజనవాడ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు పట్టికను కలెక్టర్ తనిఖీ చేశారు. ఉపాధ్యాయులందరూ సరైన సమయానికి వస్తున్నారా అని ఆరా తీశారు. విద్యార్థుల మార్కులను పరిశీలించిన కలెక్టర్, వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు.జి సి డి వో శుభలక్ష్మి, హౌసింగ్ డిఈ విఠోబా, తహసిల్దార్ రమేష్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 1.21 లక్షల మందికి రూ.51.13 కోట్లు లబ్ది

**- జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**



నిజం న్యూస్ అల్లూరి జిల్లా గూడెం కొత్తవీధి న్యూస్పాడేరు జూలై 01:- రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్ టి ఆర్ భరోసా సామజిక పింఛను పథకాన్ని లబ్దిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం పాడేరు మండలం, లగిసిపల్లి పంచాయతి పివిటిజి గ్రామమైన ఉగ్గంగోయిలో కలెక్టర్, పాడేరు మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి సంయుక్తంగా లబ్దిదారులకు ఫించన్ల పంపిణీని చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ కేటగిరీల కింద లబ్దిదారులకు పించన్లు ప్రతి నెలా ఒకటవ తేదీన అందజేయటానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని దానిని అమలు చేయడానికి ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తోందని తెలిపారు. ఈ ఫించన్ల ద్వారా జిల్లా వ్యాప్తంగా 1,21,659 మందికి రూ. 51,13,96,500 లు లబ్ధి చేకూరుతుందన్నారు. మొదటి రోజైన మంగళవారం సాయంత్రం 04.00 గంటల సమయానికి 84.69 శాతం మందికి ఫించన్లు పంపిణీ చేయడం%ఎ% జరిగింది. జిల్లాలో మొత్తం 1,21,659 మందికి రూ. 51,13,96,500 లు పించన్లు మంజూరు కాగా సాయంత్రం 04.00 గంటలకు 1,03,226(84.85%) మందికి రూ.43,30,97,500 లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి, డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. మురళి, స్థానిక నేతలు బొర్రా నాగరాజు, నోర్ర విజయ్ రాణి, లగిశపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు చికిత్స చేయడమే కాకుండా, ఆప్యాయతగా మాట్లాడాలి..





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 01 (నిజం చెపుతాం)జూలై 1వ తేదీ జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం నర్సింగాయపల్లి గ్రామ పరిధిలో ఉన్న ఎం సి హెచ్ లో నిర్వహించిన వేడుకలకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని మెడికోస్ బ్లడ్ డొనేషన్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన మెడికోస్ బ్లడ్ డొనేషన్ క్లబ్ నిర్వాహకులను కలెక్టర్ అభినందించారు. మున్ముందు రోజుల్లో కూడా క్లబ్ తరఫున ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టాలని వైద్య విద్యార్థులను అభినందించారు. కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు ఆసుపత్రికి వచ్చే రోగులకు చికిత్స చేయడమే కాకుండా, మంచి మాటలతో వారిలో మానసిక ఆత్మవిశ్వాసాన్ని కూడా పెంపొందించాలని అన్నారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు చికిత్స చేయడంతో పాటు అసలు రోగాల బారిన పడకుండా వారి ఆరోగ్యం బాగుండేలా రెండు మూడు వైద్య సలహాలు కూడా ఇవ్వాలని చెప్పారు. ఇలా చొరవ తీసుకొని పనిచేసినప్పుడే మంచి సమాజాన్ని నిర్మించగలమని అన్నారు. సేవలో ముందుంటే పేరు ప్రతిష్టలు వాటి అంతటవే వస్తాయని చెప్పారు. ముఖ్యంగా వైద్య వృత్తిలో ఉన్నవారు ఎక్కడ ఉన్న ఆ స్థానిక భాషను నేర్చుకోవడం చాలా ముఖ్యమని, భాష నేర్చుకోవడం ద్వారా రోగులతో సులువుగా మాట్లాడగలరని వారి బాధలను అర్థం చేసుకోగలరని చెప్పారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కలెక్టర్ సమక్షంలో వైద్య విద్యార్థులు కేక్ కట్ చేశారు.అనంతరం కలెక్టర్ నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్ భవనాన్ని ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ కిరణ్మయి, జిజిహెచ్ సూపర్డెంట్ రంగారావు, ఇతర వైద్యాధికారులు, వైద్య విద్యార్థులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# రైతులకు చెల్లించాల్సిన సిఎంఆర్ బకాయిలు

**%-% తక్షణ చెల్లింపు కోసం తహసిల్దార్ గారికి వినతిపత్రం సమర్పించిన**
**- మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి**



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జూలై 01 తేదీతూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం మంగళవారం మధ్యాహ్నం 2:30 గంటలకు బిక్కవోలు మండల తహసిల్దార్ కార్యాలయంలో ధాన్యం అమ్మిన రైతులకు రావలసిన సీఎంఆర్ బకాయిలు తక్షణమే చెల్లించాలని.గత సంవత్సరం మరియు ప్రస్తుత సంవత్సరం కలిపి “అన్నదాత సుఖీభవ” పథకంలో భాగంగా ఒక్కో రైతుకు ₹40,000 ఆర్థిక సహాయం ఇవ్వాలని కోరుతూ, అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మరియు మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి , వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బిక్కవోలు మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, రైతులతో కలిసి తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను పూర్తిగా మోసం చేసింది. ఎన్నికల సమయంలో వాగ్దానించిన అన్నదాత సుఖీభవ కింద ప్రతీ సంవత్సరం ప్రతి రైతుకు రూ.20,000 చొప్పున ఇవ్వాలని చెప్పి, ఇప్పటివరకు ఒక రూపాయి కూడా ఇవ్వలేదని. అలాగే సీఎంఆర్ ద్వారా ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు 24 గంటల్లో డబ్బులు చెల్లిస్తామని చెప్పి, రైతులకు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని. ఈ విషయంలో స్పందించాల్సిన బాధ్యత మరియు రైతుల ఆశలు ఆవిరయ్యేలా కాకుండా ప్రభుత్వం నైతిక బాధ్యత తీసుకుని వెంటనే బకాయిలు చెల్లించాలి. లేకపోతే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన ఉద్యమాన్ని ముమ్మరం చేస్తుంది” తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, బిక్కవోలు మండలం కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి ( బుజ్జి) ప్రజాపతినిధులు మరియు బిక్కవోలు మండల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రైతులు పాల్గొన్నారు

# లిప్రజలకు సంతృప్తికరమైన రెవెన్యూ సేవలు అందించండి





**- జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్**

నిజం న్యూస్ అల్లూరి జిల్లా గూడెం కొత్తవీధి మండలం పాడేరు జూలై 1: ప్రజలకు సంతృప్తికరమైన రెవెన్యూ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూ సదస్సులు జరిగి 6 నెలలు గడిచినా మ్యుటేషన్లు పరిష్కరించ లేదని తాహశీల్దారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. కలెక్టరేట్ వీడికాన్ఫరెన్సు హాలు నుండి సబ్ కలెక్టర్లు, 22 మండలాల రెవెన్యూ అధికారులతో పిజి ఆర్ ఎస్ ఫిర్యాదుల పరిష్కారం, మ్యుటేషన్లు, భూముల రీసర్వే, రెవెన్యూ సమస్య పరిష్కారంపై మంగళవారం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 368 రెవెన్యూ సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని పేర్కొన్నారు. సచివాలయంలో రెవెన్యూ సేవలు ప్రజలకు సక్రమంగా అందిండం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎపి సేవా సర్వీసెస్ వెబ్సైట్లో నేటికి పరిష్కరించవలసిన ఫిర్యాదులు ఎన్ని ఉన్నాయని ఆరాతీసారు. పిజి ఆర్ ఎన్, రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి తాహశీల్దారులు చొరవ చూపించాలన్నారు. ప్రతీ వారం సమస్యలు పరిష్కారానికి క్షేత్రస్థాయి సిబ్బందితో రివ్యూ చేసి ఈనెలాఖరునాటికి పూర్తి చేయాలన్నారు. మూడు విజన్లలోని సబ్ కలెక్టర్లు సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టాలని చెప్పారు. మ్యుటేషన్ల ప్రక్రియ సక్రమంగా జరగడం లేదని అసంతృప్తి వ్యక్తం చేసారు. రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలని చెప్పారు. రీ సర్వే వేగంగా జరిపించాలని ఆదేశించారువర్షాలకు ప్రజలు అప్రమత్తంఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉంటాలన్నారు. మట్టి ఇళ్లు, కచ్చా ఇళ్లలో ఉన్న వారిని పక్కా గృహాలకు తరలించాలన్నారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, కాజ్ వేలను గుర్తించి నివేదించాలన్నారు. కొట్టుకుపోయిన కాజ్ వే %వ% వద్ద ప్రమాదకర బోర్డులు, రెడ్ రిబ్బన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రజలు గెడ్డలు, వాగులు దాటవద్దని సూచించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాటర్స్ పాల్స్కు పర్యాటకులకు మధ్యాహానం నుండి పర్యాటకులను కూడదని తాహశీల్దారులకు సూచించారు. అప్రమత్తంగా ఉండాలన్నారు. వాటర్ ఫాల్స్కు అనుమతించజాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ భూముల రీ సర్వే ప్రక్రియ ఈనెల 15 తేదీ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. భూములు రీ సర్వే పకడ్బందీగా చేయించ వలసిన బాధ్యత తాహశీల్దారులపైనే ఉ ందన్నారు. రీ సర్వే చేయడానికి 13 నోటిఫికేషన్ ఎందుకు జారీ చేయడం లేదని ప్రశ్నించారు. 13 నోటిఫికేషన్ జారీ సమస్యలు, సాంకేతిక సమస్యలుంటే సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించాలన్నారు. పెదబయలు, జి.మాడుగల మారేడు మిల్లి మండలాల్లో రీ సర్వే, 13 నోటిఫికేషన్ జారీపై సంతృప్తి వ్యక్తం చేసారు. రెవెన్యూ సమస్యలు పరిష్కారంపై దృష్టి పెట్టాలన్నారు. అదే విధంగా పి జి ఆర్ ఎస్లో చూపించాలని స్వీకరించిన ఫిర్యాదులను త్వరత్వరగా పరిష్కారం చెప్పారు. అర్జీదారులతో రెవెన్యూ అధికారులు మర్యాద పూర్వకంగా మెలగాలన్నారు. గ్రామ పంచాయతీల నుండి వచ్చిన ఫిర్యాదులపై వి ఆర్ ఓలతో సమీక్షించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, డి ఆర్ ఓ కె. పద్మావతి, వర్చువల్గా రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, 22 మండలాల తాహశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకు నాయకులను, అధికారులను పంపి పెన్షన్ పంపిణీ

**- అభినందనీయం.... జి చార్వాక**



బాపట్ల( నిజం చెపుతాం) బాపట్లఎమ్మెల్యే వేగేశ నరేంద్ర వర్మ ఆదేశానుసారం 12 వ వార్డ్ లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు అల్లం గోపి,పల్లం సరోజినీ జీవన్ గారు,చింతా కిషోర్ కుమార్, పసుమర్తి యోన ,జీ చార్వాక ,%జూ% బోయేజు, సచివాలయం వెల్ఫేర్ సెక్రెటరీ, వార్డ్ ముఖ్య నాయకులతో కలిసి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనటం జరిగినది

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే జిల్లా అధికారులు, కూటమి నాయకులు



బాపట్ల (నిజం చెపుతాం )బాపట్ల మండలం గోపాపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి,బాపట్ల నియోజకవర్గం పరిశీలకులు బొంతు శివసామిరెడ్డి,ఎం.ఆర్.ఓ. సలీమా,బాపట్ల మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఆశీర్వాదం,సంసోను,ఎం.పి.డి.ఓ బాబురావు,పి.ఆర్.ఎ.ఈ మోసన్ రావు,సంధ్యారాణి,నాయకులు అధికారులు తదితరులుపాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే ప్రజా ప్రభుత్వం... పల్లం సరోజినీ జీవన్



బాపట్ల (నిజం చెపుతాం) బాపట్ల నియోజకవర్గం బాపట్ల పట్నం నందు ఎమ్మెల్యే వేగేసేన నరేంద్ర వర్మ రాజు సూచనల మేరకు,12వ వార్డులో నూతన రేషన్ షాప్ నందు బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్, బాపట్ల పట్టణ టౌన్ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు అల్లం గోపి,బాపట్ల తెలుగు యువత అధ్యక్షుడు అశోక్, పసుమర్తి యోనా, భీమా కోటేశ్వరరావు, బోయాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా బాపట్ల టౌన్ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ వృద్ధులకు, వికలాంగులకు ఐదు రోజుల ముందుగానే ఇంటింటికి బియ్యం పంపిణీ చేయడం అభినందనీయమని, మిగిలిన వారు వారి సమయానుకూలంగా ఒకటి నుండి 15 తారీకులలో ఆ సమయానికి అనుగుణంగా తీసుకోవాలని ఆయన తెలియజేశారు.

## విద్యా కుసుమానికి ఆర్థిక చేయూత



మచిలీపట్నం,జూలై 1,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.పేదరికంతో పుట్టిన ఒక విద్యా కుసుమానికీ లంకిసెట్టి ఫ్రెండ్ సర్కిల్ ఆర్థిక సహాయం అందచేసారు.మచిలీపట్నం దేశాయిపేటలోని మున్సిపల్ పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థిని షణ్ముఖ రాణి ఇటీవల విడుదలయిన పదవతరగతి పరీక్షా ఫలితాల్లో 600 మార్కులకుగాను 576 మార్కులు సాధించి పాఠశాల మొదటి స్థానం సాధించింది.అంతే కాకుండా శ్రీకాకుళం లోని త్రిబుల్ ఐటి లో సీటు సంపాదించింది.కానీ పేదరికం అడ్డుకారణంగా చదివించే పరిస్థితుల్లో తల్లి తండ్రులు లేరు.దీనిని గుర్తించిన లంకిసెట్టి ఫ్రెండ్ సర్కిల్,మైత్రి ఫౌండేషన్ తరుపున షణ్ముఖ రాణికి ఆర్థిక సహాయం అందచేసారు.గతంలో తన అక్క ఝాన్సి రాణికి సైతం ఈ విధంగానే చేయూతను అందించటం విశేషం. ఈ కార్యక్రమంలో న్యాయవాది కమ్మిల విజయకుమార్,లేడీయాంప్తుల్ ప్రభుత్వ మహిళా కళాశాల అధ్యాపకులు లంకిశెట్టి హరినాథ్ బాబు,ఆంజనేయులు,మద్దాల సువర్ణ రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ అనే పదాలను తయారు చేసింది గ్రూపులను క్రియేట్ చేసింది బ్రిటిష్ ప్రభుత్వం ఆర్.ఎస్. రత్నాకర్...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జూలై 1:- కాకినాడ జిల్లా కాకినాడ స్థానిక బాలాజీ చెరువు సెంటర్ వద్ద శాంతి నివాస్ భవన్లో ఆర్ ఏ సి సి ఎస్. నేషనల్ ప్రెసిడెంట్ మాల మహానాడు అధ్యక్షుడు రత్నాకర్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ పత్రికా సమావేశం ఏర్పాటు చేసినారు.ఆర్.ఎస్. రత్నాకర్ మాట్లాడుతూ 1935 ఆనాటి రాజ్యాంగం ప్రకారం బ్రిటిష్ ప్రభుత్వమే ఈ ఎస్సీ, ఎస్టీ గ్రూపులను విభజించకూడదని, తయారుచేసి అఫీషియల్ గా వీరికి రిజర్వేషన్ కనిపించడం జరిగింది, ఈ రిజర్వేషన్ అనేది ఆనాటి పరిస్థితుల్లోనే ఒక కంటి తుడుపు చర్యని, ఎంగిలి మెతుకుల నష్టపరిహారమని, ఈ ఎంగిలి మెతుకుల వాటాల కోసం ఈ కులాలు కొట్టుకోకూడదన్న ఉద్దేశంతోనే, విభజించకూడదన్న ఉద్దేశంతోనే ఈ గ్రూపులను క్రియేట్ చేయడం జరిగింది, ఎస్సీ ఎస్టీలపై విదేశీ పాలకులయినటువంటి వారికే విభజించకూడదన్న అవగాహన ఉన్నప్పుడు, స్వదేశీ పాలకులైన మోడీ, చంద్రబాబు రేవంత్ రెడ్డిలకు తెలియదా లేదా అని ప్రశ్నిస్తా ఉన్నాను? ఎస్సీ రిజర్వేషన్ లోనే వర్గీకరణ? చంద్రబాబుకి మోడీకి దమ్ముంటే సుప్రీంకోర్టు జడ్జిల విషయంలో, భూముల విషయంలో, పరిశ్రమల విషయంలో, దేశ సంపద విషయంలో, మీ క్యాబినెట్లో ఉన్న మంత్రి పదవుల విషయంలో వర్గీకరణ చేపట్టి మీ నిజాయితీని నిరూపించుకోండి, అంతే తప్ప రిజర్వేషన్ పేరుతో ఎస్సీ ఎస్టీలకు పడేసే ఎంగిలి మెతుకుల్లో వాటాల కోసం , ఈ కులాలు నిరంతరం కొట్టుకు చచ్చే విధంగా మీ కుటుంబ రాజకీయాలు చేస్తే సహించేది లేదు, ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ తప్పు, వెనక్కు తీసుకునే అంతవరకు కూడా, ఈ నిరంతర పోరాటం కొనసాగుద్ది, వ్యవసాయ చట్టాల విషయంలో రైతులు ఏ విధంగా పోరాటం చేశారో, అదేవిధంగా ఈ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటం కొనసాగుద్ది, మాలలంతా, మనకెందుకులే అనుకుంటే, జాతి అంతరించిపోతుంది, ఇకనైనా కళ్ళు తెరిచి రోడ్ల మీదకు వచ్చి ప్రజాస్వామ్యయుత, శాంతియుత పోరాటం చేయండి, ఎస్సీ రిజర్వేషన్ వల్ల కేవలం వందలో ముగ్గురికే బెనిఫిట్ జరుగుతా ఉంది, దీన్ని మోడీ దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 11%శీ%8 ఎస్సీ కులాలకు ఎలా సమంగా పంచుతాడు? ఇదే మీ ఎస్సీ వర్గీకరణ? చంద్రబాబు నాయుడు రెల్లి కులస్తులకు ఇచ్చేది వన్(1%) పర్సెంట్ రిజర్వేషన్ ? ఇదేమి వర్గీకరణ? సుప్రీంకోర్టుకుల జనాభా లెక్కల ప్రకారం చేయమంటే, కులాల జనాభా లెక్కలు ఈ దేశంలో జరిగాయని ప్రశ్నిస్తా ఉన్నాను రెల్లి సోదరులకు అన్యాయం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు దళిత జాతులందరూ కూడా ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణను వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేస్తా ఉన్నాను, ఈ కార్యక్రమంలో కొప్పుల ప్రేమ్ బాబు, చిన్న%శీ% వెంకటేశ్వరరావు,, నెల్లి సూరిబాబు, దారా నూకరాజు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సంక్షేమ నిర్ణయాలతో నిరుపేదల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- శాసనసభ్యులు వనమాడి కొండబాబు**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు ) జులై 1 :-ప్రజా సంక్షేమ నిర్ణయాలతో నిరుపేదల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.స్థానిక 34వ డివిజన్ బ్యాంక్ పేట నందు నిర్వహించిన కార్యక్రమంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు పాల్గొని లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను అందజేశారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే నిరుపేద కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నేడు పెన్షన్ సొమ్మును పెంచి లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని, కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా సంక్షేమ నిర్ణయాలు నిరుపేద కుటుంబాల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకువస్తున్నాయని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజు నుండే సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం, ప్రజల జీవితాల్లో గౌరవం తీసుకురావడం లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, కిడ్నీ, కాలేయం, తలసీమియా వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే లబ్ధిదారులకు ప్రతి నెలా సకాలంలో పెన్షన్లు అందించి, వారికి ఆర్థిక భరోసా కల్పిస్తోందని, కూటమి ప్రభుత్వం కేవలం ఆర్థిక సహాయం చేయడం మాత్రమే కాకుండా వారికి గౌరవప్రదమైన జీవితం ఇచ్చే ప్రయత్నం చేస్తుందని కొండబాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, గదుల సాయిబాబా, డివిజన్ నాయకులు పొంగా సత్య , బచ్చు కృష్ణ, కటౌట్ శ్రీను, నక్క సూరిబాబు, సత్తిబాబు, పొంగ సత్య, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ వైస్ చైర్మన్...



కాకినాడ జిల్లా పెద్దాపురం నిజం బ్యూరో( రామరాజు) జూలై 1:- పెద్దాపురం పట్టణంలో మంగళవారం వివిధ వార్డుల్లో అభివృద్ధి పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ పరిశీలించారు. గత వారం రోజుల గా కురుస్తున్న వర్షాలకు డ్రైనేజీ వ్యవస్థ ఎలా ఉంది,రోడ్లు, వార్డు లో పరిసరాల పరిశుభ్రత గురించి వార్డ్ కౌన్సిలర్లను,అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం లో తరచూ అనారోగ్యానికి గురవుతూ, ఆసుపత్రి కి వెళ్లే పరిస్థితులు వస్తాయని , ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకూడదని, డ్రైనేజీ లో చెత్త వేయరాదని , చిన్న పిల్లలు, వృద్ధులను వర్ష కాలం జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత ఉంది అని వార్డుల్లో ప్రజలకు మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ సూచనలను చేశారు.

## కేశవ్ రాఘువేంద్ర మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలి-శ్రీరామ్ మణికంత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్**




జిల్లా బ్యూరో..జూలై 1..నిజం చెపుతాం న్యూస్. రామచంద్రాపురం పట్టణ బిజెపి పట్టణ అధ్యక్షుడు కేశవ రాఘవేంద్ర భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని కె.గంగవరం మండలం బీజేపీ యువమోర్చా అధ్యక్షుడు పసుపర్తి శ్రీరామమణికంఠ అభిలాషించారు.ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ.... మంగళవారం కేశవ రాఘవేంద్ర పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. నిరంతరం ప్రజాసేవలో ఉండే కేశవ రాఘవేంద్ర లాంటి నాయకులు బిజెపికి కొండంత బలం అని అన్నారు.

## విశ్వనాథం ఫిట్టర్, అగ్గు తిరుపతి జనరల్ అసిస్టెంట్



అర్జీ.వన్ ఏరియా వర్క్ షాప్ లో ఈశ్వరచారి విశ్వనాథం ఫిట్టర్,అగ్గు తిరుపతి జనరల్ అసిస్టెంట్ పదవి విరమణ సందర్భం గా..వర్క్ షాప్ డీ.జీ.ఎం గీతేంద్ర సింగ్ ఆధ్వర్యంలో..ఘనంగా సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో..వర్క్ షాప్ డీ.జీ.ఎం గీతేంద్ర సింగ్,ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ బలుసు రవి,ఇంజనీర్లు చంద్రశేఖర్, శ్రీనివాస్,రాజకుమార్,రామకృష్ణ,ఆఫీస్ సూపరండెంట్ నార్ల శ్రీనివాస్,ఫోర్మెన్ లు,యూనియన్ నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.

## డాక్టర్స్ డే సందర్భంగా.. ఎమ్మెల్యే దంపతులు డాక్టర్లకు ఘన సన్మానం..





రామగుండం జులై 1 (నిజం న్యూస్)-ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..జూలై 1న డాక్టర్స్ డే సందర్భంగా.. రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం. ఎస్.రాజ్ ఠాకూర్ స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో.. ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గానికి చెందిన ప్రభుత్వ మరియు ప్రైవేట్ హాస్పిటల్‌ల డాక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, ఎమ్మెల్యే డాక్టర్లతో కలిసి,కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.వారి సేవలను గౌరవిస్తూ.. ప్రతి ఒక్క డాక్టర్‌ను శాలువాతో సత్కరించి గిఫ్టులు అందించారు. వైద్య వృత్తి అనేది ఒక నిరంతర సేవా మార్గమని, మానవత్వాన్ని కాపాడే గొప్ప బాధ్యత అని ఎమ్మెల్యే తన ప్రసంగంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో.. సీనియర్ నాయకులు కార్పొరేటర్లు డివిజన్ నాయకులు,వైద్య శాఖ ప్రతినిధులు, పలువురు ప్రముఖులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.డాక్టర్లు ఈ సన్మానాన్ని గుర్తుగా భావిస్తూ..ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

# మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీల పెండింగ్ బిల్లులు చెల్లించాలి



రామగుండం జూలై 1, (నిజం న్యూస్)–మధ్యాహ్న భోజన పథకం కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్..–సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో జిల్లా వ్యాప్తంగా ఏజెన్సీలకు గత కొన్ని నెలల నుంచి బిల్లులు చెల్లించడం లేదని,అదేవిధంగా ఇట్టి పథకం కింద పని చేస్తున్న కార్మికులకు గౌరవ వేతనం 3,000 రూ.జనవరి నుండి చెల్లించడం లేదని వెంటనే ఏజెన్సీలకు బిల్లుల చెల్లింపుతో పాటు, కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని,సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్ ఒక ప్రకటనలో..రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం గోదావరిఖని సింగరేణి సెక్టార్ వన్ స్కూల్ కు వెళ్ళి అక్కడ పని చేస్తున్న కార్మికుల సమస్యల ను అడిగి తెలుసుకున్న అనంతరం మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పోషక ఆహారం అందించడంతో పాటు,విద్యార్థులు డ్రాపౌట్ కాకుండా కేంద్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టిందని,ఈ పథకం కింద ప్రభుత్వం ఏజెన్సీ లకు బియ్యం సరఫరా చేస్తున్నారని,వంటకు కావలసిన నిత్యావసర వస్తువులు ఏజెన్సీ లు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కొనుగోలు చేసి, పిల్లలకు భోజనం పెడుతున్నారని,కానీ ప్రభుత్వం వీరి పెట్టుబడి పెట్టిన బిల్లులు చెల్లించడం లేదని,దీని వల్ల వారు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.వెంటనే వారికి బిల్లులు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా అందులో పని చేస్తున్న కార్మికులకు జనవరి 2025 నుంచి గౌరవ వేతనం చెల్లించడం లేదని,కార్మికులు తమ ఆవేదనను వ్యక్తం చేశారని,వెంటనే వారికి కూడా పెండింగ్ లో ఉన్న గౌరవ వేతనం చెల్లించే విధంగా..ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఏరియా వర్క్ షాప్ షెడ్లకు మరమ్మతులు చేపట్టాలి..

రామగుండం జులై 1, (నిజం న్యూస్)–ఏఐటియుసి.సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఏరియా వర్క్ షాప్ లో.. దాదాపుగా అన్ని సెక్షన్ల లో వర్షం వస్తే వర్క్ షాప్ అంతా వర్షం నీటితో నిండి ఉంటుందని,దీని వల్ల పని చేసే కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, యాజమాన్యం వెంటనే ఏరియా వర్క్ షాప్ లో షెడ్ లు రిపేర్ చేయాలని ఏఐటియుసి వర్క్ షాప్ కార్యదర్శి బలుసు రవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.వర్క్ షాప్ షెడ్ లు రిపేర్ చేయాలని ఎన్నో సార్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్ళిన ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు.వర్క్ షాప్ లో వర్షం వచ్చినప్పుడల్లా కార్మికులు విధులు నిర్వహించడంలో ఇబ్బందులు పడుతున్నారని గుర్తింపు సంఘం ఏఐటియుసి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని ఆయన అన్నారు. యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల కార్మికులు వర్షం వచ్చినప్పుడల్లా అనేక ఇబ్బందులు పడుతున్నారని, మెటీరియల్ తడుస్తుందని,వెంటనే యాజమాన్యం స్పందించి ఏరియా వర్క్ షాప్ కు మరమ్మతులు చేపట్టాలని ఆయన కోరారు.

# ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం జిల్లా కలెక్టర్

మహబూబాబాద్,జూలై.01 టౌన్ రిపోర్టర్, హెచ్చు ప్రవీణ్ (నిజం న్యూస్ ) ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం పొందవచ్చని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.మంగళవారం కురవి మండలం బలపాల గ్రామంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయిల్ పామ్ ప్లాంటేషన్ మెగా మేళా లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ముఖ్య అతిది గా పాల్గొని ఆయిల్ పామ్ మొక్కలు నాటారు ఈ సందర్బంగా జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న మాట్లాడుతూ బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలని మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు, ప్రత్యామ్నాయ పంటల సాగు గడప గడపకు ఆయిల్ పామ్ సాగు ఒక ఎకరానికి పామాయిల్ గెలల దిగుబడి పది టన్నులు ఒక ఎకరానికి లక్షకు పైగా ఆదాయం నెలనెలా స్థిరమైన ఆదాయం ఆయిల్ పామ్ తోనే సాధ్యం అని అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 8000 ఎకరాల పైగా పామాయిల్ సాగు అవుతుందని, 1350 ఎకరాలలో పామాయిల్ గెలలు దిగుబడి మొదలై ప్రతి రైతు ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందుతున్నారన్నారు. ఈ సంవత్సరానికి గాను 4500 ఎకరాల లక్ష్యం తో ఇప్పటి వరకు 663 ఎకరాలలో మొక్కలు నాటడానికి రైతులు అనుమతి పొందినారన్నారు ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలని, కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు,



మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారుఈ కార్యక్రమంలో రైతులు బజ్జూరి పిచ్చి రెడ్డి, బజ్జూరి ఉమా, యం. రమేష్, హనుమంత రావు, చంద్రారెడ్డి, , సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ. శ్రీనివాస్, వ్యవసాయ అధికారి జి. నరసింహ రావు, ఉద్యాన అధికారి ఆర్. శాంతి ప్రియ, వ్యవసాయ విస్తరణ అధికారి లయ, టి. జి. ఆయిల్ ఫెడ్ క్షేత్ర సిబ్బంది నాగరాజు, జి. చంద్ర ప్రకాష్, కార్యాలయ సూపరింటెండెంట్ ఆర్. శ్రీనివాస రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి హరి మరియు బిందు సేద్య ప్రతినిది ఆగస్టిన్, కె. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 9న జరిగేసార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి..

## - మండల కమిటీ సమావేశంలో -సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జూలై 01 నిజం న్యూస్ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని, పెట్టుబడిదారీ ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలి తీసుకునేందుకు తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో మండల కమిటీ సమావేశం కందాల రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సాధుల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 రద్దు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య, మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, మండల నాయకులు బాణాల రాజన్న, జిన్నా లచ్చన్న ,కందల రమేష్, కొండ ఉప్పల

# బిటి 3 పత్తి విత్తనాలను నియంత్రించాలి

## - సిపిఐ మరిపెడ మండలం కార్యదర్శి మారగాని బాలకృష్ణ



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జూలై 01 నిజం న్యూస్ మరిపెడ మండలంలోని రబీ సీజన్ వ్యవసాయ పనులు ప్రారంభమైన వేల మరిపెడ మండలంలోని అమాయకులైన రైతులను ఆసరాగా చేసుకుని బీటీ3పత్తి విత్తనాలను విచ్చలవిడిగా మరిపెడ మండలంలోని వివిధ గ్రామాల్లో విక్రయిస్తున్నారు అదేవిధంగా మరిపెడ మండలంలోని అనుమతి లేని ఫెర్టిలైజర్స్ అనుమతులు ఉండి రెన్యువల్ చేయని ఫెర్టిలైజర్స్ షాపులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ నిషేధించినటువంటి క్రిమి సహారక రసానిక ఎరువులను అన్ని ఫెర్టిలైజర్ షాపులు నిల్వలు లేకుండా చూడాలని రైతులకు ఎమ్మార్పీ ధరలకు ఎరువుల బస్తాలు క్రిమి సారక మందులను అందించాలని వారు డిమాండ్లతో కూడిన వినపత్రాన్ని మరిపెడ ఏవో కి సిపిఐ మరిపెడ మండలం తరపున కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్ యాకన్న సత్యం రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# గడపగడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు

## -జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి.



బయ్యారం: జులై. 01. (నిజం చెపుతాం)కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా మండల యూత్ నాయకులు కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి అన్నారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేయడం జరుగుతుందన్నారు.ఇప్పటికే ఇచ్చిన హామీలలో భాగంగా ఇప్పటికే నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగుల కల్పన నిరుద్యోగులకు రాజీవ యువ కిరణాలు, సబ్సిడీపై గ్యాస్ 200 యూనిట్ల ఉచిత కరెంట్, రైతు భరోసా రైతులు పండించిన సన్న రకానికి బోనస్,అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఈ విధంగా ఇచ్చిన మాట ప్రకారం ఎన్నో హామీలు అమలు పరిచి ప్రజల మన్నన పొందడం జరిగిందన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఉద్యాన పంటలు మరియు ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన సదస్సు



ఏటూరునాగారం(ములుగు) జులై1 నిజం చెపుతాం న్యూస్. ములుగు జిల్లా బ్యూరో: ఉద్యాన శాఖ మరియు కె.ఎన్ బయోసైన్స్ ఆయిల్ ఫామ్ కంపెనీ వారి అనుబంధంతో నార్లాపూర్ గ్రామము, తాడ్వాయి మండలంలో ఆయిల్ ఫామ్ పంట సాగు విధానం మరియు సబ్సిడీ వివరాల గురించి జిల్లా ఉద్యాన శాఖ అధికారి డి సంజీవరావు గారు గ్రామ రైతులకు క్లుప్తంగా వివరించి, ఒక మనిషి ప్రతిరోజు జీవించడానికి ఫామ్ ఆయిల్ తోడ్పడుతుందని రాష్ట్రంలో మనం వాడుకోవడానికి సరిపడా నూనె ఉత్పత్తి లేదు. భారతదేశంలో 97 లక్షల టన్నుల పామ్ ఆయిల్ ఉత్పత్తి కాగా 259 లక్షల టన్నుల వినియోగం ఉంటుంది.కావున 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేయాల్సిన అవసరం ఉంది. కాబట్టి ఇతర దేశాల నుండి నూనె దిగుమతి చేసుకుంటున్నాము. ఆ దిగుమతి తగ్గించి మన రైతులు ఆయిల్ ఫామ్ పంటలు పండించి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసి ఎక్కువ ఆదాయం పొందడానికి ఆయిల్ ఫామ్ పంట చాలా మంచిదని వివరించారు. అదేవిధంగా రైతులు పండ్లు, కూరగాయలు, సాగుచేసి ఎక్కువ లాభాలు పొందాలని ప్రభుత్వం నుండి అందించే రాయితీలు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ములుగు డివిజన్ ఉద్యాన అధికారి జే శ్రీకాంత్ ఆయిల్ ఫామ్ కంపెనీ ఏరియా మేనేజర్ హేమంత్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ అనిరుద్, ఏఈఓ రాజకుమార్మరియు రైతులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాశాఖ అధికారిగా దురిశెట్టి చంద్రకళ



ఏటూరునాగారం(ములుగు)జులై1 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ములుగు జిల్లా విద్యాశాఖ అధికారిగా దురిశెట్టి చంద్రకళ నియామకం చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేసిన జి.పాణినిగత నెల 16న ఏసీబీ అధికారులు కస్టడికి తీసుకోవడంతో జిల్లా విద్యాశాఖ అధికారి పోస్టుకు ఖాళీ ఏర్పడిందని, ఈ సందర్భంలో హనుమకొండలో జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న డి. వాసంతికి బాధ్యతలు అప్పగించగా ఆమె విధులలో చేరకపోవడంతో జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారిగా పనిచేస్తున్న దురిశెట్టి చంద్రకళకు ములుగు జిల్లా విద్యాశాఖ అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించినట్లు ఆయన తెలిపారు.

# పల్లా రాజేశ్వర్ రెడ్డి గారిని పరామర్శించిన రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్



ఏటూరునాగారం(ములుగు)జులై1 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఇటీవలే కాలికి శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాదులోని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డిని, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, బిఆర్ ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు.వారితోపాటు బిఆర్ఎస్ నాయకులు పురుషోత్తం, రాజ్ కుమార్ ,వినయ్, రమేష్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసిన పురపాలిక చైర్ పర్సన్ కోనేటి పుష్పలత ...



జడ్చర్ల జూలై 1, (నిజం చెపుతాం) పురపాలక పరిధి లోని 14 వ వార్డు నల్లకుంటలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నేడు 11 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు అయినటువంటి పత్రాలను పురపాలిక చైర్ పర్సన్ కోనేటి పుష్పలత అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు లక్ష్మమ్మ, స్వప్న,సత్యనారాయణ, తహసీన్, పద్మ ,హౌసింగ్ ఏఈ ఖాజామైనుద్దీన్,వార్డ్ ఆఫీసర్ శివకుమార్ పాల్గొన్నారు..

# ఘనంగా సన్మానం అందుకున్న మున్నూరు కాపు సంఘం నాయకులు



జడ్చర్ల జూలై 1 (నిజం చెపుతాం)హైదరాబాద్ బేగంపేట టూరిజం ప్లాజా లో కొత్తగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య,రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తం పటేల్ లను అపెక్స్ కమిటీ సభ్యులు,మాజీ మంత్రి గంగుల కమలాకర్,రాజ్య సభ సభ్యులు (ఎంపీ)వద్దిరాజు రవిచంద్ర , హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్,కరీంనగర్ మాజీ మేయర్ చల్లా హరిశంకర్ పటేల్,జాయింట్ కలెక్టర్ నాగేంద్ర బాబు,వీరమల్ల ప్రకాష్,మీసాల చంద్రయ్య,బుక్క వేణుగోపాల్,జియాగూడా బొట్టు రామ్ తదితరులు పాల్గొన్నారు.సంఘం నాయకులు మాట్లాడుతూ మున్నూరు కాపులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా,విద్యాపరంగా ఎదగాలని ఆకాంక్షించారూ